


# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 18 మార్చి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 120
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ నవమి రా.2.18, ఆర్ద్ర రా.9.46 వర్జ్యం ఉ.7.25 నుంచి
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి మ. 1.20 తిరిగి మ. 2.55 నుంచి 3.43 వరకు




## వికసిత ఆంధ్రప్రదేశ్
# మా లక్ష్యం

- ఈసారి కేంద్రంలో 400+ సీట్లు రావాలి
- అందుకు ఆంధ్రా కుటుంబ సభ్యులు కూడా కృషి చేయాలి
- అప్పుడే వికసిత భారత్ కూడా సాధ్యమవుతుంది
- ప్రధాని నరేంద్రమోడీ



రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలని ప్రధాని మోదీ పిలువునిచ్చారు. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరిని మించి మరొకరు పోటీ పడుతున్నారన్నారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో బొప్పూడిలో నిర్వహించిన ప్రజాగళం సభకు ప్రధాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని.. వీటిని ఒకే కుటుంబం నడుపుతోందని విమర్శించారు. ప్రజలు ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, రెండోది..

2లో



వివరాలు-9లో

## wpl 2024
# విజేత బెంగళూరు



## బెట్టింగ్ యాప్
# కుంభకోణం



6లో


- చత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్‌పై కేసు
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం

## సీఎం రేవంత్ రెడ్డికి తృటిలో తప్పిన ముప్పు



3లో

## రాష్ట్రంలో విదేశీ
# మీడియా బృందం



6లో

- సాంస్కృతిక వైవిధ్యపై అధ్యయనం
- విచ్చేసిన ఆగ్నేయాసియా, దక్షిణాసియా, యూరోప్, ఆఫ్రికా, అమెరికా దేశాల మీడియా ప్రతినిధులు



7లో

## కవిత అరెస్ట్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా వెనుక బీజేపీ

- ఇదంతా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల డ్రామాలు
- నోటిఫికేషన్ కంటే ముందే అరెస్ట్ పేరుతో రాజకీయ డ్రామాను తెరపైకి తెచ్చాయని మండిపాటు
- దక్షిణాదిన తన బలం పెంచుకోవడానికి బీజేపీ ఎత్తుగడ : అద్దంకి దయాకర్

## రైతులకు శుభవార్త
వచ్చే మూడు రోజులు వర్షాలు



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కవిత అరెస్టుతో బీజేపీకి సంబంధం లేదు



ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో భాజపాకు సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భారాస నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ భాజపాలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత పీఏలు, బినామీలు అప్రూవర్గా మారి మద్యం కుంభకోణం కేసులో వివరాలు ఇస్తున్నారని చెప్పారు. అవినీతిపరులు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదు. కోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని కవిత చెప్పాలి.

6లో

# ఈడీ ఆఫీస్‌కు కేటీఆర్

- కవిత కేసులో మరో అయిదుగురికి నోటీసులు
- నేడు ఈడి ఎదుట హాజరుకానున్న కవిత భర్త, తదితరులు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత విచారణను ఎదుర్కొంటున్నారు. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల కస్టడీలో ఉన్నారు.



3లో

## జెండాలు వేరైనా 3 పార్టీల
# అజెండా ఒకటే



2లో

- ఈ ఎన్నికల్లో గెలుపు మా కూటమిదే
- జగన్ రాజధానుల మూడు ముక్కలాట
- ఎదుగుతున్న అమరావతిని భ్రష్టు పట్టించాడు
- పేదరికం లేని భారత్ అనేది మోడీ కల
- ప్రజాగళం సభలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు

వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏదే గెలువు అని, ఎవరికీ సందేహం లేదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడ అన్నారు. మోదీ ఒక వ్యక్తి కాదు.. భారత్ను విశ్వ గురుగా మారుస్తున్న శక్తి అని, మోదీ అంటే సంక్షేమం, అభివృాఎద్ధి, భవిష్యత్తు, ఆత్మవిశ్వాసం అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని బొప్పూడిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. మన కూటమికి అండగా ఉంటామని సభకు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు సైతం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మూడు పార్టీల జెండాలు వేరైనా తమ అజెండా ఒక్కటే. అభివృద్ధి కార్యక్రమాలతో సంపద సృాఎష్టించిన వ్యక్తి ప్రధాని మోదీ. సంక్షేమ పథకాలకు కొత్త నిర్వచనం చెప్పారు మోదీ. సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనేవి ప్రధాని మోదీ నినాదాలు. పేదరికం లేని భారత్ అనేది మోదీ కల అని మనకు తెలుసు. ప్రపంచంలో భారత్కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రధాని మోదీ ఆశయాలతో మనమంతా ఏకం కావాలి.

## ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాన్ని
# స్థాపించబోతున్నాం
జనసేన అధినేత పవన్ కల్యాణ్



2లో

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తెదేపా, జనసేన, భాజపా ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. అభివృాఎద్ధిలేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నరేంద్రమోదీ రాక బలాన్నిచ్చింది. ఎన్డీయే పునర్ కలయిక ఐదు కోట్ల మందికి ఆనందాన్ని ఇచ్చింది. మూడోసారి ప్రధానమంత్రి అయి హ్యాట్రిక్ కొట్టబోతున్న మోదీకి ఏపీ ప్రజల తరవున ఘన స్వాగతం.




3లో

## పారదర్శక పాలనకు
# పెద్దపీట

- బానిసత్వం గిట్టని తెలంగాణ సమాజం
- అందుకే నిజాం పాలనపై తిరుగుబాటు
- కెసిఆర్ సైతం అదే నైజం
- రైతుబంధుకు పరిమితులు విధించాం
- ప్రగతి భవన్ ముళ్ళ కంచెను బద్దలు కొట్టాం
- మేం పాలకులం కాదు సేవకులం
- మీట్ ది ప్రెస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాం

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

చిలకలూరిపేట: రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ( ) అన్నారు. తెదేపా, జనసేన, భాజపా ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. అభివృద్ధిలేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నరేంద్రమోదీ రాక బలాన్నిచ్చింది. ఎన్డీయే పునర్ కలయిక ఐదు కోట్ల మందికి ఆనందాన్ని ఇచ్చింది. మూడోసారి ప్రధానమంత్రి అయి హ్యాట్రిక్ కొట్టబోతున్న మోదీకి ఏపీ ప్రజల తరఫున ఘన స్వాగతం. 2014లో తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రారంభమైన పొత్తు.. ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా కొత్త రూపు తీసుకోబోతోంది. అమరావతికి అండగా ఉంటానని చెప్పేందుకే ఆయన వచ్చారు. అమరావతి దేదీప్యమానంగా వెలగబోతోంది.

**రామరాజ్యం స్థాపన జరుగబోతోంది:** ముఖ్యమంత్రి జగన్ ఒక సారా వ్యాపారిగా మారారు. దేశమంతా డిజిటల్ ట్రాన్సక్షన్ చేస్తుంటే.. ఏపీలోని మద్యం షాపుల్లో మాత్రమే నగదు చలామణి చేసి దోచుకుంటున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతం ఉండగా.. ఈరోజు -3 శాతానికి దిగజారిపోయింది. అయోధ్యలో రామాలయం కట్టిన మోదీకి .. రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన చిటికనవేలంత రావణాసుడిని తీసేయటం కష్టం కాదు. డబ్బు అండ చూసుకుని ఏదైనా చేయగలనని జగన్ విర్రవీగుతున్నారు. గుజరాత్లోని ద్వారక నుంచి వచ్చిన మోదీ.. ఎన్నికల కురుక్షేత్రంలో పాంచజన్యం పూరిస్తారు.

# వికసిత ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం



చిలకలూరిపేట: రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలని ప్రధాని మోదీ మ పిలుపు నిచ్చారు. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరిని మించి మరొకరు పోటీ పడుతున్నారన్నారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో బొప్పూడిలో నిర్వహించిన ప్రజాగళం సభకు ప్రధాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని.. వీటిని ఒకే కుటుంబం నడుపుతోందని విమర్శించారు. ప్రజలు ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఒకటి కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, రెండోది.. ఏపీలో అవినీతి వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడటం అని మోదీ అన్నారు. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరితో మరొకరు పోటీపడుతున్నారని.. అందుకే గత ఐదేళ్లు రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని సెటైర్లు వేశారు. సీఎం జగన్ పార్టీ వైసీపీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు అయినా.. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు

**ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చాలని కాంగ్రెస్ కుట్ర ..**

ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలి. ఒకటి.. కేంద్రంలో ఎన్డీయే సర్కారును మూడోసారి స్థాపించటం, రెండోది.. రాష్ట్రంలో అవినీతి వైకాపా సర్కారుకు చరమగీతం పాడటం. ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడింది. దేశంతో పాటు, ఏపీ అభివృద్ధి కాంక్షించే వారంతా ముందుకొచ్చి ఎన్డీయేకు ఓటేయాలి. రాబోయే ఐదేళ్లు చాలా కీలకం. ఎన్డీయేతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగాన్ని గుర్తించి ఎన్డీయేకు ఓటు వేయాలి.

**చంద్రబాబు, పవన్ పోరాటాన్ని గుర్తించాలి**

కోటప్ప కొండ దగ్గర బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల ఆశీర్వాదం లభించినట్టు భావిస్తున్నా. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయి. అంటే ఎన్డీయే కూటమికి 400 పైచిలుకు సీట్లు వస్తాయని సూచనలా కనిపిస్తోంది. ప్రాంతీయ భావాలతోపాటు, జాతీయ భావాలను కలుపుకొని కూటమి ముందుకెళ్తుంది. ఇందులో భాగస్వాముల సంఖ్య పెరిగితే మరింత బలం పెరుగుతుంది. చంద్రబాబు, పవన్కల్యాణ్ ఇద్దరూ చాలా కాలం పాటు ఆంధ్ర రాష్ట్ర వికాసానికి చేసిన కృషి, వారి పోరాటాన్ని గుర్తించాలి. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం.

**కాంగ్రెస్సు ఎన్టీఆర్ మట్టికరిపించారు..**

ఇండియా కూటమిలోని పార్టీలు పరస్పరం విరుద్ధంగా మాట్లాడుతుంటాయి. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ కూటమి పరస్పరం పోటీ పడతాయి. దిల్లీలో మాత్రం కలిసిపోతాయి. కాంగ్రెస్ ఇండియా కూటమి మిత్రులను వాడుకుని వదిలేస్తుంది. ఇండియా కూటమి అవసరాల కోసం ఏర్పాటైన స్వార్థపరుల బృందం. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) శత జయంతి సందర్భంగా రూ.100 వెండి నాణెం విడుదల చేశాం. రాముడు, కృష్ణుడిని ఎన్టీఆర్.. తెలుగు సమాజంలో సజీవంగా ఉంచారు. ఆయన పోషించిన రాముడు, కృష్ణుడి పాత్రలు అజరామరం. తెలుగు వారికి కాంగ్రెస్ చేసిన అవమానంతోనే తెదేపా పుట్టింది. కాంగ్రెస్సు ఎన్టీఆర్ మట్టికరిపించారు. తెలుగువారి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు ఎన్డీయే ప్రభుత్వం.. భారత రత్న ఇచ్చి గౌరవించింది.

**వైసీపీ పోవాలి, కేంద్రంలో ఎన్డీఏ నెగ్గాలి..**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇక్కడ వైసీపీ పోవాలి, కేంద్రంలో ఎన్డీఏ నెగ్గాలని.. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే అంతా సవ్యంగా సాగుతుందన్నారు. వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఒకే కుటుంబానికి చెందినవారని, అంటే వైసీపీ, కాంగ్రెస్ ఒకటే ఒరలో ఉన్న కత్తులన్నారు. వైసీపీపై ఉన్న వ్యతిరేకతను కాంగ్రెస్ వైపు మళ్లించడానికి కుట్ర చేస్తున్నారని మోదీ ఆరోపించారు. ప్రజలు అభివృద్ధి కోరుకుంటే తమకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో వెనకబడి పోయిందని, దాన్ని అధిగమించడం తమ వల్లే సాధ్యమని రాష్ట్ర ప్రజలు గుర్తించాలని పిలువునిచ్చారు. ఇక్కడ కూటమి, కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ ఉంటే రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, పేదలకు సంక్షేమం అందించడం సాధ్యమని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓ పండుగ లాంటి వాతావరణం కోసం టార్చ్ లైట్ వేసి వెలుగులు నింపాలన్నారు. ఢిల్లీకి ఏపీ ప్రజలు తమ సందేశాన్ని పంపించాలంటే తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ కూటమికి ముందుచూపు లేదు..**

కాంగ్రెస్ పార్టీకి ముందు చూపు ఉండదు. కేరళలో లెఫ్ట్, కాంగ్రెస్ పార్టీ నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటారు. పశ్చిమ బెంగాల్ లో తృణముల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఓ రేంజ్లో విమర్శించుకుంటాయి. పంజాబ్లో కాంగ్రెస్, ఆప్ మార్గాలు వేరు. . తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే దివంగత నేత, దిగ్గజ నటుడు వెండితెరపై రాముడు, కృష్ణుడిగా మెప్పించారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా రూ.100 కాయిన్ మేం తీసుకొచ్చాం. పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించాం. పార్టీ ఏదైనా సరే అందర్నీ ఎన్డీఏ సర్కార్ గౌరవిస్తుందనడానికి ఇదే నిదర్శనం.ఎన్డీయే కూటమి ప్రాంతీయ పార్టీలను కలుపుకుని వెళ్తూ వారి అభివృద్ధిని కోరుకుంటుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని ప్రధాని మోదీ కితాబిచ్చారు. రాష్ట్రంలో మనం గెలిస్తే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడి, అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశాం. ఎన్డీఏలోని ప్రతి ఒక్కరూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంటారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు

**తెలుగు వారిని గౌరవించుకున్న ఎన్డీఏ ప్రభుత్వం**

ఏపీలో నీలి విప్లవానికి ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని.. యువతకు, మహిళలకు ఉద్యోగాలతో పాటు కొత్త అవకాశాల కల్పనకు ప్లాన్ చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఇండియా కూటమిలోని పార్టీలు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తాయని, వారికి ఏకాభిప్రాయం ఉండదని మోదీ సెటైర్లు వేశారు. ఓ రాష్ట్రంలో కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు పోటీ పడతాయి. కేంద్రంలో వాళ్లు కలిసిపోయామని చెప్పడం ప్రజలు గుర్తించాలని మోదీ కోరారు.

దివంగత నేత, మహానటుడు నందమూరి తారక రామారావు () శత జయంతి సందర్భంగా రూ.100 వెండి నాణెం విడుదల చేశామన్నారు. వెండితెరపై రాముడు, కృష్ణుడిగా ఎన్టీఆర్ పోషించిన పాత్రలు అజరామరం అన్నారు. మరో తెలుగు బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న తమ ప్రభుత్వం గౌరవించుకుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తుచేశారు.

**వచ్చే ఐదేళ్లు అవకాశం ఇవ్వండి..**

ఎన్డీయే సర్కారులో ప్రతిఒక్కరూ పేదల కోసం పనిచేస్తారు. ఆవాస్ యోజన కింద ఏపీలో 10 లక్షల



సాధ్యం అన్నారు.

**ఎన్డీఏ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంది**

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది. ఏపీలో అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. పీఎం ఆవాస్ యోజన కింద ఏపీలో 10 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ఈ పల్నాడు జిల్లాలో దాదాపు 5 వేల ఇళ్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్ తో ఏపీలో కోటీ 25 లక్షల మందికి లబ్ధి చేకూరింది.

జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు నల్లా కనెక్షన్లతో నీరు ఇచ్చాం. రైతుల కోసం ఎన్డీఏ ఎంతగానో కృషిచేస్తోంది. కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు జిల్లా వారికి రూ. 700 కోట్లు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ను ఎడ్యుకేషన్ హబ్గా మార్చాం. విశాఖలో ఐఐఎం, ఐఐపీఈ ఏర్పాటు చేశాం. తిరుపతిలో ఐఐటీ, ఐసర్ నిర్మించాం. మంగళగిరిలో ఎయిమ్స్, విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీ లాంటి ఎన్నో ఇళ్లు ఇచ్చాం. జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు తాగునీరు అందించాం. కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు ప్రజలకు రూ.700 కోట్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్తో ఏపీలో 1.25 కోట్ల మందికి లబ్ధి జరిగింది.

ఆంధ్రప్రదేశ్ను ఎడ్యుకేషన్ హబ్గా మార్చాం. విజయనగరం జిల్లాలో జాతీయ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విశాఖలో ఐఐఎం, ఐఐఈ, తిరుపతిలో ఐఐటీ, ఐసర్, మంగళగిరిలో ఎయిమ్స్ నిర్మించాం. పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ యువత కోసం అనేక జాతీయ విద్యా సంస్థలు నెలకొల్పాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఇవి స్థాపించాం. వచ్చే ఐదేళ్లూ డబుల్ ఇంజిన్ సర్కారుకే అవకాశం ఇవ్వండి. ఏపీలో నీలి విప్లవానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. మహిళలు, యువతకు కొత్త అవకాశాల సృష్టికి ప్రణాళికలు ఏర్పడుతాయి అని మోదీ అన్నారు.




## జెండాలు వేరైనా 3 పార్టీల అజెండా ఒకటే

- ఈ ఎన్నికల్లో గెలుపు మా కూటమిదే
- జగన్ రాజధానుల మూడు ముక్కలాట
- ఎదుగుతున్న అమరావతిని భ్రష్టు పట్టించాడు
- ప్రజాగళం సభలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు

చిలకలూరిపేట: వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏదే గెలువు అని, ఎవరికీ సందేహం లేదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ) అన్నారు. మోదీ ఒక వ్యక్తి కాదు.. భారత్ను విశ్వగురుగా మారుస్తున్న శక్తి అని, మోదీ అంటే సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు, ఆత్మవిశ్వాసం అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని బొప్పూడిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. మన కూటమికి అండగా ఉంటామని సభకు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు సైతం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

మూడు పార్టీల జెండాలు వేరైనా తమ అజెండా ఒక్కటే. అభివృద్ధి కార్యక్రమాలతో సంపద సృష్టించిన వ్యక్తి ప్రధాని మోదీ. సంక్షేమ పథకాలకు కొత్త నిర్వచనం చెప్పారు మోదీ. సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనేవి ప్రధాని మోదీ నినాదాలు. పేదరికం లేని భారత్ అనేది మోదీ కల అని మనకు తెలుసు. ప్రపంచంలో భారత్కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రధాని మోదీ ఆశయాలతో మనమంతా ఏకం కావాలి. సరైన సమయంలో దేశానికి మోదీ లాంటి నేత ప్రధాని అయ్యారు – చంద్రబాబు

**3 ముక్కలాటతో అమరావతిని భ్రష్టు పట్టించిన జగన్**

ఏపీ సీఎం వైఎస్ జగన్ రాజధానుల మూడు ముక్కలాటతో అమరావతిని భ్రష్టు పట్టించారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. 2014లో మేం వచ్చాక 11 జాతీయ విద్యాసంస్థలను తెచ్చినట్లు గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణం ప్రారంభించాం అన్నారు. గతంలో కేంద్రం సాయంతో పోలవరాన్ని 72 శాతం పూర్తి చేయగా.. అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని ఎద్దేవా చేశారు. ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ ఈ ప్రజాగళం సభ. రాబోయే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు ఏపీ భవిష్యత్తు నిర్ణయిస్తుంది. వైసీపీ పాలనలో గత ఐదేళ్లలో విధ్వంసం జరిగింది, ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి కనుక ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు మూడు పార్టీలు జత కట్టాయని కూటమి ఆవశ్యకతను చంద్రబాబు వివరించారు.

వైసీపీ పాలనతో రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు. పారిశ్రామిక వేత్తలు భయపడి పారిపోతున్నారు. మరికొందర్ని వైసీపీ ప్రభుత్వం తరిమేసింది. టీడీపీ, జనసేన నేతలతో పాటు తనపై సైతం అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేసిన ఘనుడు వైఎస్ జగన్. ఇసుక, మైనింగ్, భూములు ఇలా అన్నింటిని దోచేశారు.

## రెండు గంటలకు పైగా వేచి చూసిన ఎమ్మెల్యేలు

- దానం నాగేందర్పై అనర్హత వేటుకు ప్రయత్నం
- తొలుత అపాయింట్మెంట్ ఇచ్చిన స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో మళ్లీ రేపు కలవాలని నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని పిటిషన్ సమర్పించేందుకు బీ ఆర్ ఎస్ సిద్ధమైంది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు అపాయింట్ మెంట్ ఇవ్వడం తో స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇంటికి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి ,మాగంటి గోపీనాథ్ ,కాలేరు వెంకటేష్ ,ముఠా గోపాల్ వెళ్లారు. ఆరింటికి అపాయింట్ మెంట్ ఇచ్చి రాత్ర ఎనిమిదిన్న దాకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను స్పీకర్ ప్రసాద్ కుమార్ కలవలేదు. ఇంట్లో లేకపోవడం తో స్పీకర్ కు బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా ప్రసాద్ కుమార్ స్పందించలేదు. రెండున్నర గంటలు స్పీకర్ నివాసం వద్ద నిరీక్షించి వెనుదిరిగిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు.స్పీకర్ అపాయింట్ మెంట్ యిచ్చి తమను కలవక పోవడం భాధాకరమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి తోనే స్పీకర్ తమను కలవలేదన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. సోమవారం మరోసారి స్పీకర్ కు దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని పిటిషన్ సమర్పించేందుకు ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియా ప్రతినిధులకు తెలియజేశారు .

## అరుణాచల్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ తేదీలో మార్పు

న్యూఢిల్లీ: ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ) ఆదివారం కీలక ప్రకటన చేసింది. అరుణాచల్ ప్రదేశ్ , సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ) తేదీలను జూన్ 4వ తేదీకి బదులుగా జూన్ 2వ తేదీకి మార్చినట్టు తెలిపింది. లోక్సభ ఎన్నికల్లో పోలైన ఓట్లతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 4వ తేదీన లెక్కిస్తామని ఈసీ ఇంతకుముందు ప్రకటించింది. కాగా, ఈసీ తాజాగా ఈ రెండు అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ తేదీని అడ్వాన్స్ చేసి జూన్ 2న కౌంటింగ్ జరువుతామని ప్రకటించింది. జూన్ 2వ తేదీతో అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితి ముగియనున్నందున కౌటింగ్ తేదీని అడ్వాన్ చేసినట్టు వివరణ ఇచ్చింది. అయితే, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం పార్లమెంటరీ నియోజకవర్గాల షెడ్యూల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని తెలిపింది.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుండి పోటీ

### బరిలోకి దిగేందుకు సిద్ధమైన లాస్య నందిత సోదరి నివేదిత





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగనున్నట్టుగా దివంగత లాస్యనందిత సోదరి నివేదిత చెప్పారు.ఈ ఏడాది ఫిబ్రవరి 23న పటాన్ చెరు ఔటర్ రింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భారత రాష్ట్ర సమితికి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఈ ఏడాది మే 13న కూడ పోలింగ్ జరగనుంది. ఈ స్థానం నుండి లాస్య నందిత సోదరి నివేదిత పోటీ చేయనున్నారు.శనివారం నాడు తన నివాసంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో నివేదిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో తాను ఎన్నికల బరిలోకి దిగనున్నట్టుగా ప్రకటించారు. లాస్య నందిత మరణంతో నివేదిత ఎమ్మెల్యేగా బరిలోకి దిగాలని భావిస్తున్నారు. 2023 ఫిబ్రవరి మాసంలోనే కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో మృతి చెందారు.

దీంతో 2023 నవంబర్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం నుండి లాస్య నందితను బీఆర్ఎస్ బరిలోకి దింపింది.ఈ స్థానం నుండి లాస్య నందిత విజయం సాధించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొన్ని రోజులకే ఓ కార్యక్రమంలో పాల్గొన్న లాస్య నందిత లిఫ్ట్ లో ఇరుక్కున్నారు. ఈ ప్రమాదం నుండి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభకు తిరిగి వస్తున్న సమయంలో లాస్య నందిత కారుకు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుండి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదం నుండి బయటపడిన పది రోజులకే పటాన్ చెరు వద్ద ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో ఆమె మృతి చెందారు. దీంతో ఈ ఏడాది మే 13న సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఈ స్థానం నుండి లాస్యనందిత సోదరి నివేదిత బరిలోకి దిగనున్నారు. ఈ విషయమై బీఆర్ఎస్ నాయకత్వం కూడ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ప్రచారం సాగుతుంది. దరిమిలా నివేదిత బీఆర్ఎస్ శ్రేణులు, తన తండ్రి అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరిగే ఉప ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు ఇతర పార్టీలు కూడ సహకరించాలని ఆమె కోరారు.గత ఏడాది నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గద్దర్ కూతురు వెన్నెల పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

## ప్రజా నాయకుడు కావాలా... పైసల నాయకుడు కావాలా?

- ఢిల్లీ నుండి గల్లీ దాకా అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీ ల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడివని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమస్యలు మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో మంథని నియోజకవర్గం పరిధిలోని కామన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసిన పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ లు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను నిరాశ, నిస్పృహకు గురిచేసాయని, కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందే ప్రసక్తి లేదు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ ఇలాంటి ఎన్నో ఒడిదులుకలను ఎదుర్కొని తెలంగాణ తెచ్చిన పార్టీ ఎన్నికల ఫలితాలు ప్రజలను నిర్వహించినవి మనం వాటిని స్వాగతించాలన్నారు. తెలంగాణ రాకముందు ఎలాంటి పరిస్థితి ఉన్నది కెసిఆర్ 10 సంవత్సరాల పాలన లో కెసిఆర్ తప్పు చేశారు. కెసిఆర్ చేసిన సంక్షేమం, అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిందో ప్రజలకు తెలుసునని, తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారని అన్నారు.సాగునీళ్లు ఉచిత కరెంటు ఆనాటి ముఖ్యమంత్రులు తలుచుకుంటే ఇవ్వలేరా కానీ ఎందుకు ఇవ్వలేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు సాధ్యమైందన్నారు.

గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్ప.. వాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోయీ ఎందుకు లేదు.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కాలేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, నీళ్ళు రైతులకు ఇచ్చింది అందించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు ముఖ్యమంత్రి స్వయంగా రైతు బంధు అడిగితే చెప్పు తీసి కొడతా అంటున్నారు.

అభివృద్ధి సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడకుండా కాళేశ్వరం కేసీఆర్ అంటున్నారన్నారు. కెసిఆర్ పాలనలో రైతులకు అందిన నీళ్లు.. కాంగ్రెస్ పార్టీ పాలన నీళ్లు ఎందుకు రావడం లేదు. కెసిఆర్ చేసినప్పుడు



కనిపిస్తున్నాయి కానీ ఆస్తులు కనిపిస్త లేవని,కాంగ్రెస్ ఇచ్చిన ఆచారణ యోగ్యం కానీ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేసి, మోసపోయి గోసపడుతున్నారన్నారు.

పార్లమెంట్ ఎలక్షన్లు కాంగ్రెస్ పార్టీ ఓటు వేస్తే మేము ఏం చేసినా నడుస్తుంది, మాకే ప్రజలు ఓటేశారు. ఆరు హామీల విషయం లో ఎన్నికల తర్వాత అమలు చేసిన చేయకున్న మా ప్రభుత్వం నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం. కాంగ్రెస్ పార్టీ పాలనలో మళ్ళీ రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్ళింది. కాళేశ్వరం ప్రాజెక్టు భారీ వర్షాలకు వరదా ద్వారా ఒక పిల్లర్ కుంగిపోయింది. దానికి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అసత్య ప్రచారం చేశారన్నారు.

## రైతులకు శుభవార్త

### వచ్చే మూడు రోజులు వర్షాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో వచ్చే మూడు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని శనివారం ప్రకటన విడుదల చేసింది. వర్షానికి ముందు, వర్ష సమయంలో ఉరుములు, మెరుపులతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నదని పేర్కొంది. ఆదివారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉంది. సోమవారం మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఖమ్మం జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, సిద్దిపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, ఖమ్మం జిల్లాల్లో తేలిపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం రాజన్న సిరిసిల్ల, వరంగల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, భూపాలపల్లి, మంచిర్యాల, ములుగు, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, నాగర్కర్నూల్జిల్లాల్లో ఈదురు గాలులతో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ఇచ్చింది. ఈ మూడు రోజులు తెలంగాణలో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి మహబూబ్నగర్మినహా మిగతా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిలో అత్యధికంగా 40.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. శనివారం సాయింత్ర పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షం కురిసింది. కరీంనగర్, సిద్దిపేట జిల్లాలో వర్షం పడింది. ఈదురుగాలులతో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లింది.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 18 2024

suryaeditpage@gmail.com

## పల్లె పడుచు



అవునన్నా కాదన్నా
బతుకు నాటకంలో
ప్రతి పాత్ర సజీవమైనదే
కథ తెలియని పాత్రలు
కథనం ఎరుగని మాటలు
విరామం లేని పరుగులు...!!

పలకరించే లోపు
మాయమయ్యేవి కొన్ని
పరిచయంతో దగ్గరయ్యేవి ఇంకొన్ని
చెప్పాపెట్టకుండా
దూరమయ్యేవి మరికొన్ని
ఇన్ని పాత్రల నడుమ
ఎప్పటికీ సందిగ్ధమే
ఏ పాత్ర పయనం ఎప్పటిదాకోనని...!!

నటనలో ఆరితేరినవి కొన్ని
ఓనమాలు రానివి ఇంకొన్ని
నటించడానికి జీవించడానికి
ఏమాత్రం తేడా లేనివి మరికొన్ని...!!

నటించడం చేత కానప్పుడు
మనసు బొప్పి కట్టడం ఖాయం
జీవించడమే తెలిసినప్పుడు
గుండె గాయమవడమే న్యాయం...!!

మనసు పడిలేచిన ప్రతిసారీ
గుండె నెత్తురోడిన ప్రతీచోట
మస్తిష్కం ప్రభోదిస్తూనే వుంటుంది
ఒక్కోసారి నటించాలని
లేదంటే నేల వేదికపై
నిష్క్రమించాలని...!!

**యు.ఎల్.ఎన్.సింహా**
**7702280542**

## "మాటల్లేని మనుషులు"



గులకరాళ్లను తాకి అరిచే వాగు
లాగా ఆర్తి నిండిన శబ్దాన్ని
చేస్తుంటాను.
దుఃఖమో ఆనందమో తెలియని
వ్యక్తావ్యక్త భావంతో రోజులు
వెళ్లదీస్తుంటాను.

తడిబారిన మేఘాల్లాంటి కొందరు
నాపై అనురాగంలా
కురుస్తారని మోహపడతాను

పొడిపొడి మాటల
వర్ణాల్ని ముఖాన అద్దిపోతారు
వాళ్ళుజి
ఇనుమడించిన ఆనందం లాంటి వాడిని
నేనని
భ్రమలో బతుకుతుంటాను కదా!

వేసవి మధ్యాహ్నపు
వడగాలి లాంటి ఆపదొకటి
ముంచుకొస్తుంది.
చెట్టు లాంటి వాళ్ళ నీడ కోసం
పరిగెడుతూ పోతాను.
అందనంత ఎత్తు ఎదిగిన వాళ్ళు
నిలువ నీడ కూడా ఇవ్వరెందుకో.

అయినా!
అస్వతంత్రత
నిజానికి ఓ నరకసదృశం.

**- లేదాళ్ళ రాజేశ్వర రావు,**
**9441873602**

## చివరాఖరికి ఇలా....




పుట్టినప్పుడు తాగింది
అందరం అమ్మపాలె
పెరుగుతున్న కొద్దీ
ఎవరో వేసిన విషపు చుక్కలకు
విరిగి వేరుపడ్డామా

బంధాలను
పోగొట్టుకుని
సంబంధాలను తుడిచేసుకుని
చిరిగిన విస్తారాకులా
ఒంటరిగా విసిరి వేయపడ్డాం

ఉన్నవాళ్లుగా ఒకరం
లేని వాళ్ళుగా ఇంకొకరం
ముక్కలు ముక్కలుగా విరిగి
ఒంటరిగా ఉంటున్నాం

మానవ సంబంధాలు మృగ్యమై
వావి వరసలు మాయమై
వన్య మృగాల కన్నా హీనమై
మోడు వారిన చెట్టులా
చివరాఖరికి ఇలా మిగిలాం

**- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**

# ఇక్ష్వాకు వంశం, ప్రాచీన పల్లవ వంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

### ఇక్ష్వాకు వంశం

శాతవాహన సామ్రాజ్యం అస్తమించిన తరువాత దక్షిణాపథాన చిన్న-చిన్న రాజ్యాలు స్థాపించబడ్డాయి. సామంతులు స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. అలా చేసినవారిలో ఇక్ష్వాకులు కూడా వున్నారు. ఇక్ష్వాకు వంశీయులు విజయపురి రాజధానిగా సుమారు 75 సంవత్సరాలు ఆంధ్రదేశంలోని కొన్ని ప్రాంతాలను పాలించారు. వీరి పాలన క్రీస్తుశకం 225 నుండి క్రీస్తుశకం 300 వరకు సాగింది. గుంటూరు, నల్లగొండ, మహబూబ్ నగర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, జగ్గయ్యపేట, మధిర, నేలకొండపల్లి ప్రాంతాలు ఇక్ష్వాకు వంశీయుల పాలనలో వుండేవి. ఈ వంశంలో శాంతమూల మహారాజు, వీరపురుష దత్తుడు, ఎహువుల శాంతమూలుడు, రుళు పురుష దత్తుడు ఒకరి తరువాత ఒకరు పాలించారు.

శాతవాహన రాజులు అంతఃకలహాల్లో మునిగి వున్న కాలంలో ఇక్ష్వాకు వంశీయుడైన శాంతమూల మహారాజు విజయపురిలో స్వాతంత్ర్యం ప్రకటించి, సైన్యాన్ని సమకూర్చుకొని, ధాన్యకటకం మీద దండెత్తి, శివమకసద శాతకర్ణిని ఓడించి, రాజ్యాన్ని ఆక్రమించి, క్రీస్తు శకం 225 లో ఇక్ష్వాకు రాజ్యాన్ని స్థాపించాడు. రాజకీయ చతురుడు, మహాశూరుడైన శాంతమూల మహారాజు రాజ్యాన్ని విస్తరించాడు. తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని ఓడించి అశ్వమేధ, రాజసూయ యాగాలను చేశాడు. అన్యరాజ వంశీయులతో వివాహ సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. శాంతమూల మహారాజు పరమ వైదికుడు. వైదిక మతోద్ధారకుడు. కుమారస్వామి భక్తుడు. పరమత సహనం వున్నవాడు. మాఢరీ గోత్రంలో జన్మించిన విప్ర కన్యను వివాహం చేసుకొన్న శాంతమూల మహారాజు బ్రాహ్మణ వంశ సంజా తుడు. శాంతమూల మహారాజు సుమారు 20 సంవత్సరాలు (క్రీస్తుశకం 225-245) ఇక్ష్వాకు రాజ్యాన్ని పాలించాడు. ఈతడి పాలనా కాలంలోనే విజయపురి మహానగరంగా రూపుదిద్దుకున్నది.


శాంతమూల మహారాజు అనంతరం అతడి కుమారుడు వీరపురుష దత్తుడు ఇక్ష్వాకు రాజయ్యాడు. తండ్రిలాగానే అన్య రాజవంశీయులతో వివాహ సంబంధాలు ఏర్పరుచుకున్న కారణాన అది ఇక్ష్వాకు రాజ్య పటిష్టతకు దోహదకారి అయింది. ఉజ్జయినీ రాజకుమార్తె ఆయన పట్టపురాణి. ఇతడు మేనత్త శాంతిశ్రీ ప్రభావాన బౌద్ధమతాభిమానాన్ని కలిగినవాడు. ఇతడి పాలనాకాలంలో నాగార్జునకొండలోని బౌద్ధ ఆరామ విహారాలు, చైత్యాలయాలు, పారావత మహావిహారం, కొత్త అందాలను సంతరించుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వున్న బౌద్ధ సన్యాసులు, ప్రచారకులు, గురువులు, మతాభిమానులు, వేల సంఖ్యలో నాగార్జునకొండ బౌద్ధ క్షేత్ర సందర్శనానికి వచ్చేవారు. తనపాలనా కాలంలో చోటుచేసుకున్న విప్లవాన్ని ద్విగ్విజయంగా అణచి వేశాడు వీరపురుష దత్తుడు. ఇతడు 20 సంవత్సరాలు పాలించాడు.

వీరపురుష దత్తుడి అనంతరం ఆయన కుమారుడు ఎహువుల శాంత మూలుడు ఇక్ష్వాకు రాజ్యాన్ని 25 సంవత్సరాలు పాలించాడు. ఇతడి కాలంలో వైదిక, బౌద్ధ మతాలూ ఆదరించబడ్డాయి. ఇతడి తరువాత ఆయన కుమారుడు రుళుపురుష దత్తుడు సింహాసనాన్ని అధిష్టించి 10 సంవత్సరాలు పాలించాడు. పల్లవ రాజులు ఇక్ష్వాకులకు బద్ధ విరోధులు. వారు సమయానుకూలంగా ఇక్ష్వాకు రాజ్యభూభాగాల మీద దండయాత్ర చేసేవారు. రుళుపురుష దత్తుడి కాలంలో ఒక పథకం ప్రకారం విజయపురి రాజ్య విధ్వంసానికి పూనుకున్నారు.

పల్లవ సింహవర్మ ఇక్ష్వాకు రాజైన రుళుపురుష దత్తుడిని ఓడించి విజయపురిని ఆక్రమించాడు. అలా ఆక్రమించి పల్లవ రాజ్యాన్ని స్థాపించాడు. అంతటితో ఇక్ష్వాకు రాజ్యం అంతరించింది.

### ప్రాచీన పల్లవ వంశం

శాతవాహన వంశీయుల అనంతరం దక్షిణాపథాన్ని పాలించిన రాజ వంశాలలో పల్లవ వంశం ప్రసిద్ధమైనది. వీరి రాజధాని కంచి. వీరు ఆంధ్ర



దేశంలో కొన్ని భాగాలను ఆక్రమించి సుమారు 300 సంవత్సరాలు పాలించారు. మొత్తం మీద పల్లవ వంశీయుల పాలన ఏడు శతాబ్దాల పాటు కొనసాగింది. అందులో ప్రాచీన పల్లవుల పాలన మూడు శతాబ్దాలు, మహా పల్లవుల పాలన నాలుగు శతాబ్దాలు సాగింది. ఇక్ష్వాకు, విష్ణుకుండిన వంశీయుల చరిత్రలలో పల్లవ రాజన్యుల ప్రశంస వున్నది.

పల్లవ వంశానికి మూల పురుషుడు సింహవర్మ. ఇక్ష్వాకు వంశంలో చివరి రాజైన రుళుపురుష దత్తుడికి సామంత రాజుగా వుండిన పల్లవ సింహవర్మ కర్మ రాష్ట్రాన్ని పాలిస్తూ వుండేవాడు. అతడు మహావీరుడు. ఇతడు సైన్యాన్ని సమకూర్చుకొని రుళుపురుష దత్తుడి మీద దండయాత్ర చేశాడు. విజయుడైన తరువాత రాజ్య విస్తరణకు పూనుకున్నాడు. విజయాలతో చెలరేగిన పల్లవ సింహవర్మ స్వతంత్రుడై క్రీస్తుశకం 300లో పల్లవ రాజ్యాన్ని స్థాపించి కాంచీ నగరాన్ని రాజధానిగా చేసుకున్నాడు. పల్లవ సింహవర్మ అమరావతి, తొండై మండలాలను పాలించే సామంతుడైన నాగరాజ కన్యను వివాహం చేసుకోవడం వల్ల నాగారాజ్యం భార్య వారసత్వంగా వచ్చింది. ఇతడు మొత్తం 10 సంవత్సరాలు పాలన చేశాడు.

పల్లవ సింహవర్మ తరువాత అతడి కొడుకు శివస్కందవర్మ పల్లవ సింహాసనాన్ని అధిష్టించాడు. అతడు కర్నాటక ప్రాంతాల మీద దండయాత్ర చేసి విజయుడయ్యాడు. అప్పటికి పల్లవ రాజ్యం కృష్ణా, తుంగభద్ర, కావేరీ పరీవాహ ప్రాంతాలకు విస్తరించి, మహా సామ్రాజ్యంగా రూపుదిద్దుకున్నది. తండ్రి స్థాపించిన రాజ్యాన్ని చక్కగా పాలిస్తూనే అనేక రాజ్యాలను జయిస్తూ శివస్కందవర్మ పల్లవ రాజ్య ప్రతిష్టను ఇనుమడింప చేశాడు. ఇతడి పాలనాకాలం క్రీస్తుశకం 310-335.

శివస్కందవర్మ మరణించిన తరువాత అతడి సోదరుడు విష్ణుగోపవర్మ పల్లవ రాజుగా సుమారు 15 సంవత్సరాలు (క్రీస్తుశకం 335-350) పాలించాడు. ఇతడి పాలనా కాలంలో మగధ సామ్రాజ్యాదీశుడు, విజేత, గొప్ప శూరుడైన సముద్రగుప్తుడి దక్షిణాపథ దండయాత్రలు ఆరంభమయ్యాయి. ఆ దండయాత్రల వల్ల దక్షిణాపథంలోని రాజ్యాలు అల్లకల్లోలమైనాయి. పల్లవ రాజ్యంలోని సామంతులు తిరుగుబాటు చేసి స్వతంత్ర రాజ్యాలను స్థాపించారు. చోళ వంశీయులు, కందర రాజులు స్వతంత్రులయ్యారు. విష్ణుగోపవర్మ తన సోదరుడి కుమారుడు కుమార విష్ణువుకు రాజ్యాన్ని అప్పగించి దివంగతుడయ్యాడు.

సమర్ధ పాలకుడైన కుమార విష్ణువు పల్లవ రాజ్యాన్ని అధిష్టించిన తరువాత సామంత రాజుల తిరుగుబాటును అణచివేశాడు. ఇతడి పాలనా కాలం 20 (క్రీస్తుశకం 350-370) సంవత్సరాలు. ఆ తరువాత కుమార విష్ణువు కుమారుడు (రెండవ) స్కందవర్మ 15 సంవత్సరాలు క్రీస్తుశకం 385 వరకు పాలించాడు. స్కందవర్మ కుమారుడు వీరవర్మ క్రీస్తుశకం 400 వరకు సుమారు 15 సంవత్సరాలు పాలించాడు.

వీరవర్మ తరువాత అతడి కుమారుడు విజయస్కందవర్మ రాజ్యపాలనాధికారం వహించాడు. ఇతడు అసహాయ శూరుడు. విజేత. సుమారు 36 (క్రీస్తుశకం 400-436) సంవత్సరాలు పాలించాడు. కందర రాజులను

### బ్రాహ్మణ రాజులు 4 & 5)

ఓడించి కర్మ రాష్ట్రంలో పల్లవుల ఆధిపత్యాన్ని నెలకొల్పాడు.

విజయస్కందవర్మ కుమారుడు సింహవర్మ పల్లవ రాజులలో ప్రముఖుడు. ఇతడు సుదీర్ఘ కాలం (క్రీస్తు శకం 436-480) సుమారు 44 సంవత్సరాలు రాజ్యాన్ని పాలించాడు. విజేత అయిన సింహవర్మ ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిగ్విజయ యాత్రలు చేశాడు. కర్మ రాష్ట్రాన్ని జయించాడు. బాణ రాజులను ఓడించాడు. కర్నాటక ప్రాంతాన్ని పల్లవ రాజ్యంలో చేర్చాడు. దక్షిణ భారత దేశంలో అజేయుడుగా పేరొందాడు. సింహవర్మ అనంతరం అతడి కుమారుడు నాల్గవ స్కందవర్మ సింహాసనాన్ని అధిష్టించి 10 సంవత్సరాలు (క్రీస్తుశకం 480-490) మాత్రమే పాలించాడు.

నాల్గవ స్కందవర్మ కుమారుడు నందివర్మ 10 సంవత్సరాలు (క్రీస్తుశకం 490-500) పాలించాడు. ఇతడి కాలంలో కదంబ వంశీయులు బలపడి పల్లవ రాజ్య భూభాగాలను ఆక్రమించుకున్నారు. కాంచీపురం కూడా కదంబ వంశీయుల వశమైంది. పల్లవ రాజ్యం క్షీణించ సాగింది. నందివర్మ సోదరుడు రెండవ కుమార విష్ణువు క్రీస్తుశకం 500 లో పల్లవ రాజ్య పీఠాన్ని అలంకరించి 20 సంవత్సరాలు పాలించాడు. సమర్ధుడని పేరు తెచ్చుకున్నాడు. కదంబుల మీద దండయాత్రలు చేసి కాంచీపురాన్నుండి వారిని తరిమిగొట్టి ఆక్రమించి పూర్వ ప్రతిష్టను నెలకొల్పాడు.

రెండవ కుమార విష్ణువు కుమారుడు బుద్ధవర్మ మహా బలపరాక్రమశాలి. ఇతడు క్రీస్తుశకం 530 వరకు 10 సంవత్సరాలు పాలించాడు. బుద్ధవర్మ తరువాత అతడి కుమారుడు మూడవ కుమార విష్ణువు రాజ్యానికి వచ్చి క్రీస్తుశకం 550 వరకు సుమారు 20 సంవత్సరాలు పాలించాడు. ఇతడు సమర్ధుడు కాదు. కదంబులు, రేనాటి చోళులు పల్లవ భూభాగాలను ఇతడి కాలంలో ఆక్రమించుకున్నారు. కుమార విష్ణువుతో కాంచీపుర పల్లవ రాజ్యం అమరించి పోయింది. రెండవ సింహవర్మ ఆంధ్రదేశ భూభాగాలను జయించాడు. ఇతడి సంతతివారు కాంచీపుర పల్లవ సార్వభౌములకు విధేయులుగా ఆంధ్ర ప్రాంతాన్ని స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యంగా పాలించేవారు. సింహవర్మ తరువాత అతడి కుమారుడు విష్ణుగోపుడు ప్రభువయ్యాడు. ఇతడి పాలన నెల్లూరు, చిత్తూరు మండలాలకే పరిమితమై పోయింది.

ఇతడి తరువాత నాల్గవ సింహవర్మ క్రీస్తుశకం 550లో రాజయ్యాడు. ఇతడు గొప్ప వీరుడు. పరాక్రమవంతుడు. కాంచీపురాన్ని ఆక్రమించి దానిని రాజధానిగా చేసుకుని పూర్వ పల్లవ రాజ్యవైభవాన్ని పునరుద్ధరించాడు. కాంచీపురాన్ని ఆక్రమించిన తరువాత ఆంధ్ర భూభాగాలను జయించాలనుకుని, కర్మరాష్ట్రం మీద దండెత్తిన నాల్గవ సింహవర్మకు పరాజయం ఎదురైంది. ఆ విధంగా ఆంధ్ర దేశంలో పల్లవ పాలనకు స్వస్తి వాక్యం పలకడం జరిగింది. సింహవర్మ క్రీస్తుశకం 570 వరకు 20 సంవత్సరాలు పాలించాడు.

నాల్గవ సింహవర్మ అనంతరం అతడి కుమారుడు సింహ విష్ణువు రాజ్యానికి వచ్చాడు. కాంచీపురం రాజధానిగా 30 సంవత్సరాలు క్రీస్తుశకం 600 వరకు పాలించాడు. సింహవిష్ణువు తదనంతరం అతడి కుమారుడు మహేంద్రవర్మ రాజయ్యాడు. ఇతడి పాలనా కాలంలో ఆంధ్ర దేశంలో మిగిలి వున్న పల్లవ రాజ్య భూభాగాలన్నీ బాదామీ చాళుక్యుల వశమయ్యాయి. బాదామీ చాళుక్య రాజైన రెండవ పులకేశి విజృంభించి క్రీస్తుశకం 617 లో కర్మ రాష్ట్రాన్ని జయించాడు. పల్లవ అధికారం ఆంధ్ర దేశంలో అంతరించింది.


రెండవ పులకేశి కాంచీ నగరం వరకు చొచ్చుకుపోయి మహేంద్రవర్మను ఎదుర్కొని యుద్ధం చేసి విజయుడయ్యాడు. మహేంద్రవర్మ పరాజితుడై దక్షిణ ప్రాంతాలను క్రీస్తుశకం 630 వరకు పాలించాడు, మహేంద్రవర్మ తరువాత పల్లవ రాజ్యాన్ని ఏలిన రాజులకు ఆంధ్ర దేశంతో సంబంధం తెగిపోయింది. పల్లవుల రాజ్యం మొత్తం 7 శతాబ్దాలు కొనసాగింది. చాళుక్యులు ఆంధ్ర దేశాన్ని ఆక్రమించుకునే వరకు పల్లవులు ఆంధ్రదేశాన కృష్ణా నది దక్షిణ ప్రాంతాలను ఆక్రమించి పాలించగలిగారు.

**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

# తెలుగు సాహితీ సామాజిక అన్వేషణ తదేక

సాహిత్యం అనేది చారిత్రక, రాజకీయ, సామాజిక,ఆరిక, సాంకేతిక, అంశాలతో మిళితమై భాష భావుకతతో చెప్పబడినది. పదునైన అక్షరాలతో, లోతైన అర్థాలతో, చెప్పబడిన శిల్ప సౌందర్యం సాహిత్యం. నాటి వేదా కాలము నుండి నేటి సాంకేతిక యుగం వరకు ఈ ప్రపంచం మానవ పరిణామ క్రమంలో వచ్చిన మార్పులు. అది జ్ఞానమైన, ఆత్మజ్ఞానమైన, విద్యా విజ్ఞానమైన, యుద్ధమైన, విప్లవమైన, ఏ సామాజిక పరిణామమైన. పద్యం, గద్యం, పాట, నవల, నాటకం, కథా, కవిత , వ్యాసంగాలతో రూపుదిద్దబడినది. దీనికి నిదర్శనం డాక్టర్ మహమ్మద్ హసేన్ గారు రచించిన సామాజిక సాహితి విశ్లేషణతో రూపుదిద్దబడిన సాహిత్య విమర్శ వ్యాసాల సమూహారం "తదేక" ఈ సాహితీ విమర్శలో ఇది ఉంది ఇది లేదు అనే సందేహం లేకుండా సాధ్యమైనా అంతవరకు పాఠకుడికి కావలసిన విధంగా సాహిత్యాన్ని కాచి వడపోసి అత్యంత విలువైన భలమైన సాహిత్యాన్ని అందించారు డాక్టర్ హాసేన్ గారు. ఒక వైపు తెలుగు సాహిత్యంలో మైనార్టీ స్త్రీవాద జీవన చిత్రణ, మరొకవైపు దళిత మైనార్టీ స్త్రీవాద సాహిత్యం తులనాత్మక పరిశీలన, ఇంకొక వైపు తెలుగు సాహితీ కవిత గుబాలింపుల పాటల ప్రవాహాలతో తెలుగు సాహితీ వరవడిని సృష్టించారు హసేన్ గారు. ఒక తండ్రి కన్నీళ్లు భయాలు బయటికి కనిపించవు. అతను ప్రేమను బయటికి ప్రకటించడు. అతను ఇచ్చే మనో ధైర్యమే మన జీవితాలను తీర్చిదిద్దుతాయి. "ఏమైనా నాన్న మాటలకందని పదం) నాన్న లేకుంటే అంతా ఉత్తదే/ నా ప్రతి అడుగులో ఆయన పాదముద్రలే"ఎంత పాడిన ఒడవని గీతం అని తెలంగాణ ఉద్యమ గొంతుక అంబటి వెంకన్న గారి కలం నుండి నాన్నపై కవిత ప్రేమ అక్షర ప్రవాహం ఆలోచింప చేస్తుంది.

పెన్నును "గన్ను"గా అక్షరాన్ని "అస్త్రంగా" లేదా "ఆయుధంగా" కూడా వాడతారు సాహితీవేత్తలు. అక్షరాలను ఆత్మగా చేసుకుని బ్రతికిన వాళ్ళు కొందరు. అక్షరాన్ని ఆత్మగా ఆవాహన చేసుకుని మనసుని మదించిన వారు మరికొందరు. "ఇప్పుడొక పలక దొరికితే బాగుండు/ చెరిపి రాయాల్సిన జీవితపు పాఠాలు/చాలా గుర్తుకొస్తు న్నాయి"బాల్యపు జ్ఞాపకాలు ఎవరికైనా మధురమే. తీరిక లేకుండా జీవితపు పోరాటం చేస్తే నాకు అలానే అనిపిస్తుంది. కొత్త పలక దొరికితే బాగుండునని హసే న్ తన బాల్య జ్ఞాపకాలను కూడా గుర్తు చేసుకున్నారు. అలిశెట్టి స్వరం కవితా భాస్వరం బ్రతికింది కొద్ది కాలమే అయిన బలమైన సాహితి ముద్రవేశారు. సమా జం లోని అవి నీతి అక్రమాలను అదరక, చెదరక, బెదరక, కళాని ముందుకు నడిపి కవిత సేద్యం చేసిన కవికర్షకుడు అలిశెట్టి ప్రభాకర్. ఒక నక్క/ప్రమాణ స్వీకారం చేసిందంట/ఇంకెవర్ని మోసగించనని/ఒక పులి/పశ్చాతాపం ప్రకటించిందట/తోటి జంతువుల్ని సంహరించినందుకు/ఈ కట్టు కథ విని/గొర్రెలింకా /పుర్రెలుపుతూనే ఉన్నాయ్/అంటు నాటి నేటి రాజకీయ నాయకుల వర్తించే అక్షర సత్యాలను తన కవిత్వంతో ఆజ్యం పోసిన అలిశెట్టి ప్రభాకర్ జీవితంపై హసేన్ గారి సాహితీ విమర్శ ద్వితీయ.




తెలుగు సినిమా పూతోటలో పాటల సిరివెన్నెలను కురిపించిన కవి. తాత్వికత, తార్కికత, భావకత, ఆవేదన ఆర్ద్రతతో అచ్చమైన, స్వచ్ఛమైన, సాహితి సోబగులతో సృజనాత్మక పాటలు రాసిన సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి సాహితీ ప్రస్థానం. ఎప్పుడు ఒప్పుకోక వద్దురా ఓటమి... /ఎప్పుడు వదులు కోవద్దురా ఓరి మి/వి శ్రమించవద్దు ఏ క్షణం..../ విస్మరించవద్దు నిర్ణయం. అంటు నిరాశ, నిస్పృహల, మధ్య కొట్టుమిట్టా డుతున్న వారికి "ఆత్మవిశ్వాసం" కలిగించే ఎన్నో పాటలను అందించిన సిరివెన్నెల సీతారామ శాస్త్రికి అక్షర సిరాను ధారపోశారు హసేన్ గారు. నూరు సంవ త్సరాలలో సాంఘికంగా, రాజకీ యం గా, కవిత్వాపరంగా, ఆంధ్రప్రదేశంలో అనేక ఉద్యమాలు తలెత్తాయి. జాతీయోద్యమం, భావకవితో ద్యమం, అభ్యుదయ, దిగాంబర, విప్లవ ,ఉద్యమాలు. స్త్రీవాదం, దళితవాదం, మైనార్టీ వాద ఉద్యమాలు కూడా చరిత్రకు మరో మార్గం చూపాయి. షాజహాన్ అనే ముస్లిం కవయిత్రి ముస్లిమ్ స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ఊహ తెలియని వయ-స్సులో/గుమ్మానికి పరదా కడితే/రంగురంగుల కుచ్చులు చూసి మురిసిపోయే దాన్ని/అప్పుడే స్వేచ్ఛకి మొదటి బేడి అని/తెలుసుకోలేని పసి దాన్ని.../గుమ్మానికి కట్టినట్టే అమ్మ ముఖానికి బురఖా కడితే/స్వప్నం లాంటి జిందగీ కి శాపమని అప్పట్లో తెలియని దాన్ని/ఇలా ముస్లిం స్త్రీల జీవితం పదాల మాటున నలిగిపోవడాన్ని నిరసిస్తూ మీరు బిగించిన ఇనుప సంకెళ్లని విదిలిచ్చి వేయగల గుండె ధైర్యం చాలా ఉందంటూ కవయిత్రి షాజహాన్ తో మిగిలిన ముస్లింవాద కవుల రచన విశ్లేషనను తెలుగు సాహితీ మైనారిటీ స్త్రీవాద జీవన చిత్రణ చేశారు డాక్టర్ హసేన్ గారు.

మన సంస్కృతిలో మన దేశ అభివృద్ధిలో బంజారాల పాత్ర చరిత్ర మరవదు గిరిజన తండాలలో నేడు పాశ్చాత్య సంస్కృతి ప్రవేశించడంతో విషనాగు కోరల్లో చిక్కుకొని విలువలాడుతున్నాయి. బాయీ!/ముంబై గాలి తన్నుకుపోయిందా/అడవి పుష్పమా! నా బంజారా భాష్పమా!!/లంబాడి ఆడపిల్ల/చంప్లి/చంపకండిరా/అది రేపటి ఛాంపియన్/ఆడపిల్లలను అమ్ముకునే దుస్థితిని నేటికీ గిరిజన ప్రాంతాల్లో చూస్తూనే ఉన్నాం. అలానే గర్భంలో ఉన్నప్పుడో, పుట్టిన తర్వాతనో, ఆడపిల్లలను చంపటం గిరిజనుల అమాయకత్వానికి నిదర్శనం. ఆడపిల్లల్ని చంపకండి అదే ఆడపిల్ల రేపటి ఒలంపిక్ ఛాంపియన్ కావచ్చు అని డాక్టర్ హసేన్ విశ్లేషణ ఆలోచింప చేస్తుంది.

రణరంగం కాని చోటు/భూస్థలమంత వెతికిన దొరకదు /గతమంతా తడిసే రక్తమున/కాకుంటే కన్నీళ్ళతో/ ఇతిహాసపు చీకటి కోణం/అట్టడుగున పడి కనిపించని/ కథలన్నీ కావాలిప్పుడు/దాచేస్తే దాగని సత్యం/ మహాప్రస్థానం ఈ కావ్యంలో దేశ చరిత్రలు శీర్షికతో ఈ కవితను శ్రీ శ్రీ చారిత్రక దృక్పథాన్ని తెలియజేశారు.

1972లో ఓల్గా ప్రతి స్త్రీ ఒక నిర్మలా కావాలి అంటూ స్త్రీవాద కవిత్వానికి బీజం వేశారు. అందమైన దోపిడీకి/ పవిత్రమైన హింసకు/న్యాయమైన దాస్యానికి/ బలైపోయిన నేను/భారత స్త్రీని!! అంటూ విప్లవ తిరు గుబాటు స్ఫురిస్తు స్త్రీవాద కవిత్వాన్ని సృష్టించారు. నేను పుట్టక ముందే/ దేశద్రోహుల జాబితాలో నమోదైఉంది నాపేరు/ముస్లింలను దేశ ద్రోహులుగా చిత్రించడాన్ని ఖాదర్ మొహీముద్దీన్ కవిత్వీకరించిన తీరు ను, దళిత మైనార్టీ స్త్రీవాద సాహి త్యాన్ని తులనాత్మక పరిశీలన చేశారు హసేన్ గారు. తెలంగాణ జీవన చిత్రనకు దర్పణం "పొత్తి"ఈ నవల తెలంగాణలోని సామాజిక జీవన విధానాన్ని గ్రామీణ ప్రాంతపు నేప థ్యాన్ని మాండలిక భాషా పదాలను ఉపయోగించి తెలంగాణ శిల్పాన్ని తెలియజేశారు. తెలుగు సాహిత్యంలో ఇటు భావక విత్వానికి, అటు అభ్యుదయ కవిత్వానికి, మధ్యయ మార్గంగా సాహిత్యాన్ని కొనసాగించిన వారు బాలగం గాధర్ తిలక్ ఆయన రచన అమృతం కురిసిన రాత్రి/ అందరూ నిద్రపోతున్నారు/నేను మాత్రం తలుపు తెరిచి ఇల్లు విడిచి/ఎక్కడికో దూరంగా/కొండ దాటి కోన దాటి/వెన్నెల మైదానంలోకి/వెళ్లి నిలుచున్నాను. అనే తిలక్ గారి అద్భుతమైన కల్పానికి భావ కవిత్వానికి ఓ నిదర్శనం ఈ కవితా సంపుటి 1971లో కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు దక్కించుకొని తెలుగు సాహిత్యానికి గౌరవం దక్కించిన తీరు అద్వితీయంగా వివరించారు రచయిత. ఇక తెలుగు సాహిత్యం విషయానికొస్తే చాలామంది కవులు పలు సృజనాత్మక రచనలు చేసి సమాజంపై జరగని ముద్ర వేశారు. వారిలో డాక్టర్ సి.నారాయణరెడ్డి గారు ప్రముఖులు. నేను పుట్టక ముందే/నెత్తి మీద నీలి తెర/కాళ్ళ కింద ధూళి పొర/ధూళి పొరల్లో పొడిచిన/విత్తుల పొత్తికడుపులో/ చెట్లు నెత్తురు పోసుకున్నాయి. ఈ వాక్యాలలో మనకు అర్థమవుతుంది. సీనారే కవిత్వం యొక్క తీరు ఈ విశ్వంభరకు 1988లో జ్ఞానపీఠ అవార్డు వరించటం సీనారే కవిత్వంలోని మానవతావాదం తాత్విక చింతన ప్రకృతి విశ్వాంతరాలకు అద్దం పట్టింది అని డాక్టర్ హసేన్ అక్షరార్చన అద్భుతం. తెలుగు సాహిత్యము నుండి 2004వ సంవత్సరంలో గుంటూరు శేషేంద్ర శర్మ గారి "నా దేశం నా ప్రజలు" కావ్యం నోబుల్ సాహిత్య బహుమతికి నామినేట్ కావటం తెలుగు సాహిత్యం యొక్క గొప్పతనం. "నదులు కవులు భూగోళపు రక్తనాళాలు/నదులు ప్రవహిస్తాయి/కవితల్లా పక్షుల కోసం పశువుల కోసం/మనుషుల కోసం /నదులు కంటున్న కలలు పొలాల్లో/ఫలిస్తాయి/దరిత్రిని హలం దున్నితే/అప్పుడు అవుతుంది/అది ఒక దేశం/ దరిత్రిని కలం దున్నితే/అది ఒక ఇతిహాసం. శేషేంద్ర గారి కవిత్వం గూర్చి ఎంత చెప్పినా తక్కువే అంటు న్నారు హసైన్ గారు. గగనమెక్కిన పాట గద్దరన్న అనే శీర్షికతో గద్దర్ ఒక ప్రభంజనం, ఒక ఉప్పెన, జన సమ్మోహన శక్తి, ప్రజా ఉద్యమకారుడు, ఒక చరిత్ర ,విప్లవం, ఎర్రజెండా చేతబట్టి ,వేదికలెక్కి మానవ సంబంధాల వారధిగా సాహితీ వేతగా ,విప్లవ సాహిత్యానికి సారథిగా ఇలా అనేక కోణాల్లో గద్దర్ ను పరిశీలించి పరిశోధన వ్యాసం రాశారు విమర్శకులు డాక్టర్ హసేన్ గారు.

హసేన్ గారు అటు సమాజాన్ని ఇటు సాహిత్యాన్ని మిళితం చేసి చారిత్రక, రాజకీయ, ఆర్థిక ,సామాజిక, సాంస్కృతిక, అంశాలను కోడీకరించి నేటి సాహితీ యువతరానికి సరికొత్త మార్గం చూపారు. ఇది తెలుగు సాహిత్యానికి ఒక పరిశోధనా గ్రంథం "తదేక" సాహిత్యానికి ఒక దిక్సూచిగా చెప్పవచ్చు. తెలుగు సాహిత్య విమర్శకు యువ రక్తం మహమ్మద్ హసేన్ అని ఆచార్య ధార్ల వెంకటేశ్వరరావు గారు అభిప్రాయాన్ని అక్షరాల నిజం చేశారు. డాక్టర్ మహమ్మద్ హసేన్ గారికి సాహితీ అక్షర అభినందనలు తెలియజేస్తూ.

**పూసపాటి వేదాద్రి**
**9912197694**

## న్యాయం నట్టింట నిలిచింది



వినరా భారత వీరకుమారా విషయం చెబుతాను
మన రాజకీయ భామ చేసే రంకు
చెబుతాను
డబ్బులేనిదే గడవదు ఈ రాజకీయ భామకు
బడా పారిశ్రామిక వేత్తలపై వేసింది కన్ను
ఓ రాజబాట వేసింది మన రాజకీయ భామ
ఆ బాట పేరే ఎలక్టొరల్ బాండ్స్
అవి ఏకంగా స్టేట్ బ్యాంక్ లో అమ్ముతారు
కోట్లరూపాయలు కొల్లగొట్టే పథకం అది
నీ పేరు గోప్యంగా ఉంచుతారు
బడా పరిశ్రామిక వేత్తలు
రాజకీయ భామతో లాలూచికి ఇది సోపానం
సులువుగా చెప్పాలంటే
ఇది లంచానికి రాజమార్గమే సుమా!
లంచం ఇవ్వడం నేరమే తీసుకోవడం నేరమే
ఈ సూత్రానికి మినహాయింపే
మన ఎలక్టొరల్ బాండ్స్
విచిత్రం ఏమిటంటే ఎవరిచ్చింది
ఎవరికి తెలియదు
అంటే స్విస్ బ్యాంక్ కు ఏమితీసిపోదు
ఆదాయంపై పన్నుకు పూర్తి మినహాయింపు
ఇలాంటి సౌకర్యం పెన్షనర్లకు లేదు సుమా!

విరాళాలంటూ కోట్లు పోగు చేస్తారు
ఓటరన్నను ఆశపెడతారు
సారాతో ముంచుతారు
పచ్చనోటును పంచుతారు
అలా ఎన్నికల్లో గెలుపు పొందుతారు
అటుపై బడా పారిశ్రామిక వేత్తల
చెప్పుచేతల్లో ఉంటారు

ప్రజాస్వామ్యంలో
కాపలా కళ్ళు లేకపోలేదు
ఈ రాజకీయ భామ రంకు బయట పెట్టనెంచి
ఏకంగా సుప్రీమ్ కోర్టునే ఆశ్రయించారు కొందరు

ఎలక్టొరల్ బాండ్స్ అంటే
"క్విడ్ ప్రొ కో" అంటే పరస్పరం లబ్ధి పొందడం
అని తేల్చింది మన సుప్రీమ్ కోర్టు
విరాళాలిచ్చిన వీరుల పేర్లు
వెబ్ సైట్ లో పెట్టమనింది
ఇకనుండి ఎలక్టొరల్ బాండ్స్ నిషేదించింది
న్యాయం నేడు గెలిచింది
నట్టింట నిలిచింది
జయహో న్యాయదేవత

డా వి.డి.రాజగోపాల్
9505690690

# కవిత అరెస్టుతో బీజేపీకి సంబంధం లేదు

హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో భాజపాకు సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భారాస నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ భాజపాలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత పీఏలు, బినామీలు అప్రూవర్గా మారి మద్యం కుంభకోణం కేసులో వివరాలు ఇస్తున్నారని చెప్పారు. అవినీతిపరులు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదు. కోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని కవిత చెప్పాలి. బినామీలతో మద్యం వ్యాపారాలు మీరు చేసి మాపై విమర్శలా? ఈడీ స్వతంత్ర సంస్థ.. దానికి అధికారాలు ఉంటాయి. హైదరాబాద్లో అసదుద్దీన్ ఒవైసీపై గెలుస్తాం. కాంగ్రెస్ హామీలు ఫ్లెక్సీల వరకే అమలవుతున్నాయి. అని కిషన్‌రెడ్డి అన్నారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన కేటీఆర్, హరీష్‌రావు

ఢిల్లీ: ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవితను భర్త అనిల్తో పాటు భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్రావు కలిశారు. ఆమె అరెస్టు సవాల్ చేస్తూ అనిల్ సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనున్నట్టు సమాచారం. ఢిల్లీ మద్యం కేసులో శుక్రవారం అరెస్ట్ అయిన భారాస ఎమ్మెల్సీ కవితకు రౌజ్‌ఎవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఈనెల 23వరకు ఈడీ కస్టడీ విధించిన విషయం తెలిసిందే.

# కార్పూలింగ్.. ప్లాస్టిక్ కట్టడి..




- పర్యావరణహిత ఎన్నికలకు ఈసీ పిలుపు
- ప్రచారం, ఎన్నికల నిర్వహణలో కాగితం వినియోగం తగ్గింపు,
- కర్బన ఉద్గారాల కట్టడి తదితర అంశాల్లో ఈసీ కీలక సూచనలు

ఢిల్లీ : దేశంలో ఎన్నికల సందడి మొదలైంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు సభలు, రోడ్ షోలు, ఇంటింటికి తిరుగుతూ.. అధికార, విపక్ష పార్టీలు ప్రచార జోరు పెంచనున్నాయి. ఈ క్రమంలోనే కరపత్రాలు, బ్యానర్లు, పోస్టర్లు ఇతర్రతా రూపాల్లో పెద్దఎత్తున ప్రచార సామగ్రి వాడకంలోకి రానుంది. ఎన్నికల, రాజకీయ కార్యకలాపాలకు వాహనాల వినియోగం కూడా పెరగనుంది. ఈ నేపథ్యంలోనే పర్యావరణహిత పోలింగ్ నిర్వహణకు ఈసీ పిలుపునిచ్చింది. వ్యర్థాల నిర్వహణ, కాగితం వినియోగం తగ్గింపు, కర్బన ఉద్గారాల కట్టడి విషయంలో అధికార యంత్రాంగం, పార్టీలకు కీలక సూచనలు జారీ చేసింది. ఒకసారి వాడిపారేసే ప్లాస్టిక్, పాలిథిన్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, ప్రత్యామ్నాయాలు ఎంచుకోవాలి. వ్యర్థాల సేకరణ, తరలింపు, నిర్వహణ విషయంలో తగు చర్యలు అవసరం. ఓటర్ల జాబితా ఇతర్రతా సామగ్రి విషయంలో కాగితం వినియోగాన్ని తగ్గించి, పేపర్కు రెండువైపులా ప్రింటింగ్ అవకాశాలను పరిశీలించాలి. సమాచార మార్పిడి కోసం ఆన్లైన్ విధానం మేలు. కార్పూలింగ్ (ఒకే వాహనంలో పలువురు ప్రయాణించడం), ప్రజారవాణా వినియోగాన్ని పెంచడంతోపాటు ఓటర్లకు ప్రయాణ దూరాన్ని తగ్గించేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రచార కార్యక్రమాల్లో పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించాలి అని ఈసీ సూచించింది. ఉద్గారాలను లెక్కగట్టి.. చెట్లను నాటి..పర్యావరణహిత ఎన్నికల దిశగా గతంలో ప్రయత్నాలు జరిగాయి. శ్రీలంకకు చెందిన శ్రీలంక పొదుజన పెరమున పార్టీ 2019లో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ తరహా ప్రచారం చేపట్టింది. ఎన్నికల సమయంలో ఉపయోగించిన వాహనాలు, విద్యుత్ వినియోగానికి సంబంధించిన కర్బన ఉద్గారాలను లెక్కగట్టింది. అనంతరం ప్రజల భాగస్వామ్యంతో చెట్లను నాటడం ద్వారా నష్టాన్ని భర్తీ చేసింది. 2019 సార్వత్రిక సమరం సమయంలో కేరళ హైకోర్టు స్థానికంగా ప్రచారంలో ఫ్లెక్సీలు, నాన్-బయోడిగ్రేడబుల్ సామగ్రిపై నిషేధం విధించింది. దీంతో పార్టీలు గోడలపై రాతలు, పేపర్ పోస్టర్లను ప్రత్యామ్నాయాలుగా ఎంచుకున్నాయి. తిరువనంతపురంలో హరిత ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం కృషి చేసింది. కార్యకర్తలకు గ్రామాల్లో శిక్షణా సమావేశాలు నిర్వహించింది. 2022లో గోవా అసెంబ్లీ ఎన్నికల సమయంలో పర్యావరణహిత సామగ్రితో రూపొందించిన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# బెట్టింగ్ యాప్ కుంభకోణం..

- చత్తీస్‌ఘఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్‌పై కేసు
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం



రాయ్పూర్: మహాదేవ్ బెట్టింగ్ యాప్ ) కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న చత్తీస్గఢ్ () మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ పై రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం సు నమోదు చేసింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం అధికారులు తెలిపారు. గతేడాది ఛత్తీస్గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహాదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కేసు విచారణ చేపట్టిన ఈడీ అప్పట్లో సంచలన విషయాలు వెల్లడించింది. యాప్ ప్రమోటర్లు అప్పటి ఛత్తీస్గఢ్ సీఎంగా ఉన్న భూపేశ్ బఘేల్కు రూ.508 కోట్లు మేర ఇచ్చినట్లు ఆరోపించింది. ఈ కేసు విచారణ సమయంలోనే మాజీ సీఎంపై యాప్ ఓనర్ శుభమ్ సోనీ సంచలన ఆరోపణలు చేశాడు. బెట్టింగ్ యాప్ను రూపొందించేందుకు అప్పట్లో సీఎంగా ఉన్న భూపేశ్ తనను ప్రోత్సాహించారని, ఆయనకు రూ.508 కోట్లు చెల్లించానంటూ పేర్కొన్నాడు. బెట్టింగ్ యాప్నకు అసలైన ఓనర్ ఆయనేనని పేర్కొన్నాడు. ఈ కేసులో తన సహచరులు అరెస్టైన తర్వాత బఘేల్ తనని యూఏఈకి పారిపోవాలని సలహా ఇచ్చిన్నట్లు తెలిపాడు. అప్పట్లో ఈ ఆరోపణలను బఘేల్ ఖండించారు. తనపై ఉద్దేశపూర్వకంగానే భాజపా దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. తాజాగా ఈడీ ఇచ్చిన నివేదిక ఆధారంగా బఘేల్తోపాటు యాప్ ప్రమోటర్లు రవి ఉప్పల్, సౌరభ్ చంద్రాకర్, శుభమ్ సోనీ, అనిల్ కుమార్ అగర్వాల్ సహా 14 మందిపై కేసు నమోదు చేసింది.

# పాకిస్థాన్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి..!



పెష్పఎవర్ : వాయువ్య పాకిస్థాన్ లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఏకంగా సైనిక స్థావరంపైనే ఆత్మాహుతి దాడి చేశారు. భారీగా పేలుడు పదార్థాలను అమర్చిన వాహనంతో సైనిక పోస్టును ఢీకొట్టారు. ఈ ఘటనలో పలువురు సైనికులు చనిపోయారు. ఆ తర్వాత భద్రతా దళాలతో జరిగిన కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు కూడా హతమయ్యారు. వారిలో కొందరు బాంబులు అమర్చిన ఆత్మాహుతి దాడి జాకెట్లను ధరించినట్లు గుర్తించారు. కొత్తగా ఏర్పాటు చేసిన జైషే ఫురాసనే మహమ్మద్ సంస్థ ఈ దాడికి బాధ్యత వహించింది. అనంతరం చోటు చేసుకొన్న కాల్పుల్లో ఇద్దరు ఆఫీసర్లు చనిపోయినట్లు పాక్ సైన్యం వెల్లడించింది. మిలటరీ పోస్టు కూడా ఒక వైపు పూర్తిగా కూలిపోయిందని తెలిపింది. ఈ దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసీఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఉత్తర వజీరిస్థాన్ చాలా ఏళ్లుగా పాక్ తాలిబన్లు సహా పలు ఉగ్ర సంస్థలకు కీలక కేంద్రంగా ఉంది.

# అనేక పార్టీలకు సున్నా!



- కొన్ని పార్టీలకు భారీ స్థాయిలో విరాళాలు
- వందల సంఖ్యలో పార్టీలకు ఎటువంటి విరాళాలు రాలేదు
- అందుబాటులో ఎన్నికల సంఘం ఉంచిన నివేదికలో వెల్లడి

ఢిల్లీ: ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిన ఎలక్టోరల్ బాండ్ల వివరాల్లో అనేక కీలక విషయాలు బయటపడ్డాయి. కొన్ని రాజకీయ పార్టీలకు వచ్చిన విరాళాలే రూ.వేల కోట్లు ఉన్నాయి. ఇలా భారీ విరాళాలు ఇచ్చినదాంట్లో ఒక సంస్థ.. ఒకే పార్టీకి రూ.509 కోట్లు విరాళం ఇచ్చినట్లు వెల్లడైంది. ఇలా కొన్నింటికి భారీ స్థాయిలో విరాళాలు వచ్చినప్పటికీ.. వందల సంఖ్యలో పార్టీలకు ఎటువంటి విరాళాలూ అందలేదని తేలింది. దాదాపు గుర్తింపు పొందిన/పొందని 500 పార్టీలు ఉండటం గమనార్హం. ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సంస్థ యజమాని లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ ( ) మొత్తంగా రూ.1368 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేశారు. వీటిలో దాదాపు 37శాతం (రూ.509 కోట్లు) డీఎంకేకు విరాళంగా ఇచ్చారు. మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ . జాతీయ పార్టీగా గుర్తింపు పొందినప్పటికీ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎలాంటి విరాళాలు పొందలేదని తేలింది. ఎన్నికల సంఘానికి ఈ విషయాన్ని బీఎస్పీ తెలియజేసింది. మేఘాలయాలో అధికారంలో ఉన్న నేషనల్ పీపుల్స్పార్టీకీ ఎటువంటి విరాళాలు రాలేదు. జమ్మూ కశ్మీర్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందిన నేషనల్ కాన్ఫరెన్సు రూ.50లక్షలే వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా భారతీ గ్రూపు వాటిని కొనుగోలు చేసింది. సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్ అలాంబిక్ ఫార్మా ద్వారా రూ.50లక్షలు వచ్చాయి. సీపీఐ, సీపీఎం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, సీపీఐ-ఎంఎల్ పార్టీలకు ఎటువంటి నిధులు సమకూరలేదు. వాటి సిద్ధాంతాల ప్రకారం వాటిని తిరస్కరించినట్లు సమాచారం. అనేక రాష్ట్రాల్లో క్రియాశీలంగా ఉన్న పార్టీలకూ విరాళాలు రాలేదు. మహారాష్ట్రలో రాజ్థాకకు చెందిన నవనిర్మాణ్ సేన, ఏఐఎంఐఎం, ఐఏయూడీఎఫ్, మిజోరం పీపుల్స్ మూమెంట్, అసోం గణ పరిషత్, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్, కేరళ కాంగ్రెస్, దివంగత విజయ్కాంతకు చెందిన డీఎండీకే, ఐఎన్ఎల్డీ, తమిళ్ మనీలా కాంగ్రెస్లకు ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు లభించలేదు.

# తెలంగాణలో విదేశీ మీడియా బృందం

- సాంస్కృతిక వైవిధ్యపై అధ్యయనం
- విచ్చేసిన ఆగ్నేయాసియా, దక్షిణాసియా , యూరోప్, ఆఫ్రికా , అమెరికా దేశాల మీడియా ప్రతినిధులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వివిధ దేశాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేసి పరస్పర అవగాహనతో ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని పెంపొందించటకు మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. అందులో భాగంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియా , యూరోప్, ఆఫ్రికా , అమెరికా దేశాల మీడియా ప్రతినిధులు మనదేశంలో పర్యటించుటకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యటన షెడ్యూల్ రూపొందిస్తున్నది. మీడియా ఎక్స్చేంజ్ లో భాగంగా ఈ నెల 17 ఆదివారం నుండి 20 వ తేదీ వరకు 12 యూరప్ దేశాల కు చెందిన 22 మంది మీడియా ప్రతినిధులు తెలంగాణ లో పర్యటించుటకు హైదరాబాద్ చేరుకున్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో యూరోపియన్ మీడియా బృా ఎందానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హన్మంతరావు ఆదేశాల మేరకు రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రెటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ మీడియా బృాఎందం వెంట న్యూ ఢిల్లీ నుండి విదేశీ వ్యవహారాల మంత్రత్వశాఖ అధికారి చంద్రేశ్ సింగ్ వచ్చారు. యూరోప్ లోని ఆల్బేనియా, క్రొయేషియా, సైప్రస్, చెక్ రిపబ్లిక్, ఈస్తొనియ, ఫిన్లాండ్, లాట్వియా, లిథుయేనియా, పోలాండ్, రొమేనియా, సెర్బియా, స్లోవేకియా దేశాలలోని పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు చెందిన 22 మంది ప్రతినిధులు ఈ బృాఎందంలో ఉన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఆదివారం గోల్కొండ కోట, శిల్పారామం లను సందర్శిస్తారు. ఈ నెల 18 న భారత్ బయోటెక్, టి హబ్, టి వర్క్స్, స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ లను, 19 న , రామోజీ ఫిల్మ్ సిటీ లను సందర్శిస్తారు. ఆయా సంస్థల గురించి తెలుసుకుంటారు.

# అమెరికాకు నిఘా నెట్వర్క్ నిర్మిస్తున్న స్పేస్ఎక్స్..?



వాషింగ్టన్ వందల కొద్దీ ఉపగ్రహాలతో అమెరికా నిఘా నెట్వర్కు నిర్మిస్తోంది. వాటిని కక్ష్యలోకి చేర్చే పని స్పేస్ఎక్స్ చేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. స్పేస్ఎక్స్కు చెందిన స్టార్షీల్డ్ విభాగం ఈ మేరకు 2021లో ఎన్ఆర్వో విభాగంతో ఒప్పందం చేసుకుంది. దీని విలువ 1.8 బిలియన్ డాలర్లు. ఎన్ఆర్వో సంస్థే అమెరికా నిఘా ఉపగ్రహాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. ఈ కొత్త ప్రాజెక్టులోని శాటిలైట్లు పదాతి దళానికి సహకరించనున్నాయి. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే అమెరికా ఇంటెలిజెన్స్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రపంచంలో ఏ మూలనైనా తన లక్ష్యాలను వేగంగా గుర్తించే అవకాశం లభిస్తుంది. ఈ విషయాన్ని వాల్స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. మరోవైపు ఈ కాంట్రాక్టు స్పేస్ఎక్స్ స్పందించలేదు. ఇక ఎన్ఆర్వో మాత్రం తాము ప్రభుత్వ ఏజెన్సీలు, కంపెనీలు, పరిశోధనా సంస్థలతో కలిసి ప్రపంచంలో ఇప్పటి వరకూ ఎవరూ నిర్మించలేని స్థాయిలో శాటిలైట్ వ్యవస్థ ఏర్పాటుపై పనిచేస్తున్నట్లు పేర్కొంది. దీనిలో స్పేస్ఎక్స్ పాత్ర ఏంటనేది మాత్రం స్పష్టంగా చెప్పలేదు.

2020లో దాదాపు డజనకుపైగా ప్రొటోటైప్ ఉపగ్రహాలను స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సాయంతో కక్ష్యలోకి చేర్చారు. అప్పట్లో ఇందుకోసం 200 మిలియన్ డాలర్లు తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత 1.8 బిలియన్ డాలర్ల కాంట్రాక్టు లభించింది. స్పేస్ఎక్స్ కొద్ది కాలంగా చాలా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించినా.. ప్రభుత్వం లేదా ఆ సంస్థగానీ బహిరంగంగా ప్రస్తావించలేదు.

ఉక్రెయిన్ యుద్ధంలో తన స్టార్ లింక్ సేవలను వాడే విషయంలో మస్క్, బైడెన్ మధ్య అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. అయినా, ఆయన కంపెనీకి ఇంటెలిజెన్స్ కాంట్రాక్టు లభించడం గమనార్హం.

# స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా

- ప్రజల ఆమోదంతో గెలుపొందుతా
- గతంలో రెండు సార్లు ఆశీర్వదించారు
- మూడోసారి గెలుపు నాదే
- వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ)



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ ప్రకటించారు. ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రజల్లో ఆదరణ ఉన్న కలవపూడి శివకు ప్రజల్లో విశేష ఆదరణ ఉంది. స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు దగ్గరైన కలవపూడి శివకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల్లో విశేష ఆదరణ చూడకున్న కలవపూడి శివకు గత ఎన్నికల్లో ఎంపీ సీట్ ఇచ్చి పరాజయం పాలైన తర్వాత కలవపూడి శివకు టికెట్ ప్రకటించలేదు..తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కరోనా కష్టకాలంలో కార్యకర్తలకు అండదండగా సేవలందించారు. అయితే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఉండి నియోజకవర్గం నుండి సీటు ఆశించారు. అయితే అధిష్టానం రామరాజును అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో తీవ్ర నిరాశాన్ని స్వాఎహలకు లోనైనా కలవపూడి శివ తన అనుచర వర్గంతో సమావేశమయ్యారు. టికెట్ కేటాయించే ముందు కనీసం అధిష్టానం తనతో చర్చలు జరపకుండా తనను అవమానపరిచిందని మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు కార్యకర్తలు పార్టీ శ్రేణులు రోజురోజుకు మద్దతు ప్రకటిస్తున్నారు. తమలో ఎంతోమందికి రాజకీయ ఓ నామాలు నేర్పారని, అనేక పదవుల్లో తమను కూర్చోబెట్టారని సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని గౌరవాన్ని కల్పించారని, ఆపదలో ఉన్న ఎంతోమందిని ఆదుకున్నారని తెలిస్తే పలుకుతారని పేర్కొన్నారు. మీతోనే మా పయనం అంటూ వేటుకూరి శివరామరాజు(కలవపూడి శివ) అనుచరులు ఉండి నియోజకవర్గ మంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజకీయాలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఇంటలిజెన్స్ నివేదికల ద్వారా వైసిపి ఉండి నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివకు టికెట్ ఇవ్వాలన్నట్టు సూచన చేయడంతో ఆయన అనుచర వర్గంతో చర్చించి రెండు రోజుల్లో వైసీపీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనైనా స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది ప్రజలకు సేవ చేయాలని యోచిస్తున్నారు కల్వపూడి శివ.

# 37 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

## పార్టీ కోసం కష్టపడిన నేతలకు అవకాశం

హైదరాబాద్.... తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నామినేటెడ్ పదవుల భర్తీ చేపట్టింది. 37 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. చాలా మంది నేతలు ఈ పదవులు ఆశించారు. దరఖాస్తు కూడా చేసుకున్నారు. అయితే పార్టీ విజయం కోసం కష్టపడిన నేతలకే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇచ్చింది . అలాంటి వారిని కార్పొరేషన్ ఛైర్మన్ పదవి వరించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహంతో ముందుకెళుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అదే విధానాన్ని అమలు చేసింది. మంచి విజయాన్ని అందుకుని ప్రభుత్వాన్ని పార్టీ చేసింది. ఇప్పుడు పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు పావులు కదువుతోంది. పార్టీలో చురుకుగా పనిచేసే వారిని గుర్తిస్తోంది. వారికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చి గుర్తింపు, గౌరవాన్ని ఇస్తోంది.

కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు పొందిన నేతలు లోక్ సభ ఎన్నికల్లోనూ యాక్టివ్ గా పనిచేస్తారని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అందుకోసం కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులు భర్తీ చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించినా దక్కని నేతలకు ఇప్పుడు కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. అసెంబ్లీ ఎన్నికల వేళ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేకపోయిన నేతలను బుజ్జగించారు. పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యత ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

అలాంటి నేతలకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తగిన పదవి ఇచ్చి గౌరవిస్తోంది. మరికొందరు నేతలు లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నారు.

కానీ టిక్కెట్ ఇచ్చే అవకాశం లేకపోవడంతో కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు.

కార్పొరేషన్ ఛైర్మన్ పదవి పొందిన నేతల వివరాలు..

పటేల్ రమేష్ రెడ్డి.. టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్
నేరెళ్ల శారద.. మహిళా కమిషన్
నూతి శ్రీకాంత్.. బీసీ ఆర్థిక సంస్థ
రాయ నాగేశ్వరరావు.. గిడ్డంగుల సంస్థ
ఎన్. ప్రీతమ్.. ఎస్సీ కార్పొరేషన్
శివసేనారెడ్డి.. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ
ఈరవత్రి అనిల్.. ఖనిజాభివృాఎద్ధి సంస్థ
జగదీశ్వరరావు .. ఇరిగేషన్ డెవలప్ మెంట్ సంస్థ
మెట్టు సాయికుమార్.. మత్స్య సహకార సంఘాల సమాఖ్య
గురునాథ్ రెడ్డి పోలీసు గృాఎహనిర్మాణ సంస్థ
జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయా డెయిరీ
బెల్లయ్య నాయక్.. గిరిజన సహకార ఆర్థిక సంస్థ
జంగా రాఘవరెడ్డి.. ఆయిల్ ఫెడ్
రియాజ్ గ్రంథాలయ పరిషత్
నిర్మల .. పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ
అన్వేష్ రెడ్డి.. విత్తనాభివృాఎద్ధి సంస్థ
విజయబాబు.. రాష్ట్ర సహకార గృాఎహనిర్మాణ సమాఖ్య
కాసుల బాలరాజు.. ఆగ్రోస్
శోభారాణి మహిళా సహకార అభివృాఎద్ధి సంస్థ
మానాల మోహన్ రెడ్డి.. రాష్ట్ర సహకార యూనియన్
చల్లా నరసింహారెడ్డి.. అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృాఎద్ధి సంస్థ
నాగు.. గిరిజన సహకార, ఆర్థికాభివృాఎద్ధి సంస్థ
జనక్ ప్రసాద్ ..కనీస వేతన సలహా మండలి
వీరయ్య.. దివ్యాంగుల సంస్థ
నాయుడు సత్యనారాయణ.. హస్త కళల సంస్థ
ఎం.ఎ . జబ్బార్.. మైనార్టీల ఆర్థిక సంస్థ వైఎస్ ఛైర్మన్
మల్ రెడ్డి రాంరెడ్డి.. రోడ్డు అభివృాఎద్ధి సంస్థ
కాల్వ సుజాత.. వైశ్య సంస్థ
పొదెం వీరయ్య .. అటవీ అభివృాఎద్ధి సంస్థ
ప్రకాశ్ రెడ్డి.. రాష్ట్ర ట్రేడింగ్ ప్రమోషన్ కార్పొరేషన్
నరేందర్ రెడ్డి.. శాతవాహన అర్బన్ అభివృాఎద్ధి సంస్థ
వుంజాల అలేఖ్య.. సంగీత నాటక అకాడమీ
గిరిధర్ రెడ్డి .. ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ
మన్నె సతీశ్ కుమార్.. రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ అభివృాఎద్ధి సంస్థ
జైపాల్.. అత్యంత వెనుకబడిన వర్గాల అభివృాఎద్ధి సంస్థ
వెంకట్రామిరెడ్డి .. కాకతీయ అర్బన్ అభివృాఎద్ధి సంస్థ
ఎం.ఎ. ఫహీం.. తెలంగాణ ఫుడ్స్

# కాంగ్రెస్‌లో జోష్...

- సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల అభ్యర్థుల ప్రకటన
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ జోష్.. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల అభ్యర్థుల ప్రకటన తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలకు పెద్దఎత్తున సమాయత్తం అవుతోంది. ఇప్పటికే సర్వేలన్నీ అనుకూలంగా ఉండగా.. అంతకుమించిన ఫలితాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లోక్ సభ అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో ఆశ్చర్యకర ఎంపికలు ఉండడం గమనార్హం. మరోవైపు ప్రభుత్వ చీఫ్ విప్ వంటి అత్యంత కీలకమైన పదవి ఎవరికి ఇవ్వనుందో ప్రకటించింది. అత్యంత కీలక పదవి అసెంబ్లీలో సీఎం తరఫున బాధ్యతలు చక్కబెట్టేది చీఫ్ విప్. ప్రభుత్వ గళాన్ని బలంగా వినిపించే పదవి ఇది. కాంగ్రెస్ సర్కారు ఏర్పడి మూడు నెలలు అయినా.. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలో ఇంతకాలం నిర్ణయించలేదు. మల్ రెడ్డి రంగారెడ్డి వంటి సీనియర్ నాయకుడికి ఇస్తారని కథనాలు వచ్చాయి. అయితే, తాజాగా ప్రభుత్వ చీఫ్ విప్‌గా పట్నం మహేందర్ రెడ్డిని నియమించింది. చేవెళ్ల, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులుగా రంజిత్ రెడ్డి, దానం నాగేందర్ లను ఎంపిక చేశారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున సిటింగ్ ఎంపీగా ఉన్నారు. అయితే, ఆయనకు టికెట్ దక్కలేదు. మరోవైపు దానం నాగేందర్ ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి గెలిచారు. కొన్ని రోజులుగా కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య దాగుడుమూతలు ఆడుతున్నారు. ఆదివారం వీరిద్దరూ కాంగ్రెస్‌లో చేరారు. వెంటనే ఎంపీ టికెట్ లు సాధించారు. దేశంలో అతిపెద్ద నియోజకవర్గం, మొన్నటివరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం మల్కాజిగిరి. అలాంటి సీటు కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకం. అక్కడినుంచి ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని ప్రకటించారు. ఆమె చీఫ్ విప్ గా నియమితులైన మహేందర్ రెడ్డి సతీమణి. బీఆర్ఎస్ నుంచి రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గానూ ఉన్నారు. ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికలకు ముందే ఈ దంపతులు కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరిగింది. అయితే మహేందర్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి బీఆర్ఎస్ బుజ్జగించింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో ఇప్పుడు మహేందర్ రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరారు.



## కవిత అరెస్ట్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా వెనుక బీజేపీ

● ఇదంతా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల డ్రామా అని విమర్శ ● నోటిఫికేషన్ కంటే ముందే అరెస్ట్ పేరుతో రాజకీయ డ్రామాను తెరపైకి తెచ్చాయని మండిపాటు ● దక్షిణాదిన తన బలం పెంచుకోవడానికి బీజేపీ ఎత్తుగడ : అద్దంకి దయాకర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్, బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా ఈ రెండింటి వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఆరోపించారు. శనివారం ఆయన గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడుతూ... ఇదంతా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల డ్రామా అని విమర్శించారు.
లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని అందుకే తమ పార్టీని దెబ్బకొట్టడానికి ఆ రెండు పార్టీలు ఈ డ్రామాతో ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే అరెస్ట్ పేరుతో రాజకీయ డ్రామాను తెరపైకి తెచ్చారన్నారు. ఢిల్లీ మద్యం కేసును ఓ వెబ్ సిరీస్లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి డ్రామాలను తెలంగాణ ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. దక్షిణాదిన తన బలం పెంచుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని.. ఇందులో భాగంగా ఈ ఎత్తుగడ వేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్కు బీజేపీ సహకరిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోందన్నారు.



# అవినీతి సర్కార్ను దించేద్దాం

## ఏపీ ప్రజలకు ప్రధాని పిలుపు

● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్పై ప్రధాని నరేంద్ర మోడీ ఫైర్ ● ఆదివారం చిలకలూరి పేట ప్రజాగళం సభలో ముఖ్య అతిధిగా ప్రధాని ● జగన్ తనకెవరూ అడ్డు లేరని భావిస్తున్నాడని విసుర్లు

చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్పై( ) ప్రధాని నరేంద్ర మోదీ( ) తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించాల్సింది రాష్ట్ర ప్రజలేనని అన్నారు. ఆదివారం చిలకలూరి పేట పరిధిలో జరిగిన ప్రజాగళం సభకు( ) ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. సీఎం జగన్పై నిప్పులు చెరిగారు. జగన్ తనకెవరూ అడ్డు లేరని భావిస్తున్నాడని, అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు పడగొట్టాల్సిందేనని పిలుపునిచ్చారు. అవినీతి విషయంలో ఏపీ మంత్రులు పోటీ పడుతున్నారని ప్రధాని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృఎద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృఎద్ధి కుంటుపడిందన్నారు. ఢిల్లీలో, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలను అధికారంలోకి తేవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ప్రధాని మోదీ. ఏపీ ప్రజలు ఈ ఎన్నికల్లో రెండు సంకల్పాలు తీసుకోవాలని.. ఇందులో మొదటిది ఎన్డీయే సర్కారును మూడోసారి ఏర్పాటు చేయడం, మరోటి ఏపీలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడటం అని అన్నారు.

**పేదవారి గురించి ఆలోచించే ప్రభుత్వం ఎన్డీయే..**
దేశంలో పేదవారి గురించి ఆలోచించే ప్రభుత్వం కేవలం ఎన్డీయే మాత్రమే అనని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సేవానిరతితో సేవను అందిస్తోందన్నారు. దేశ ప్రజల్లో కోట్లాది మందిని పేదరికం నుంచి బయటపడేశామన్నారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి 10 లక్షలు ఇళ్లు ఇస్తే దానిలో 5 వేల ఇళ్లు పల్నాడుకే ఇచ్చామని చెప్పారు ప్రధాని. జల్ జీవన్ మిషన్ కింద ఏపీలో ఎలాంటి డబ్బు తీసుకోకుండా కోటిమందికి నల్లా కనెక్షన్ ఇచ్చామన్నారు.

**ఏపీ అభివృఎద్ధి కోసం బాబు, పవన్ కృషి**
ఇదే సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్పై ప్రశంసలు కురిపించారు ప్రధాని మోదీ. ఏపీ అభివృఎద్ధి కోసం చంద్రబాబు, పవన్ రాత్ర్ర పగలు కష్టపడుతున్నారని అన్నారు. కోటప్పకొండ నుండి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆశీర్వాదం లభిస్తున్నట్లు భావిస్తున్నానని ప్రధాని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే తాను ఆంధ్రప్రదేశ్కు వచ్చానని అన్నారు. మూడవ సారి అధికారంలోకి వస్తే దృఎఢమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈసారి జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాల్లో ఎన్డీయేకు 400 సీట్లు వస్తాయని సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు ప్రధాని మోదీ. అభివృఎద్ధి చెందే దేశానికి, ఆంధ్రప్రదేశ్కు 400 సీట్లు అవసరం అని అన్నారు. ఎన్డీయే పొత్తులో స్థానిక ప్రజలు ఆకాంక్షలు, జాతీయ వృఎద్ధి రెండింటినీ కలిసి తీసుకువెళతామన్నారు. ఎన్డీయే బలం మరింత పెరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇద్దరు చాలా కాలం నుంచి ఏపీ వికాసం కోసం రాత్ర పగలు పనిచేస్తున్నారని, ఎన్డీయే లక్ష్యం వికసిత్ భారత్, వికసిత్ ఏపీ నిర్మాణం జరగాలని కోరుకుంటున్నామన్నారు. భాగస్వాములు పెరగడం వల్ల ఎన్డీయే బలం మరింత పెరుగుతోందన్నారు.

**కాంగ్రెస్పై మోదీ విమర్శలు..**
పనిలో పనిగా కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు ప్రధాని నరేంద్ర మోదీ. కాంగ్రెస్ తన మిత్ర పక్షాలను వాడుకుని వదిలేస్తుందన్నారు. ఎన్డీయేలో తాము అందరినీ కలుపుకుని వెళ్తున్నామని చెప్పారు. అదే ఇండియా కూటమిలో ఒకరంటే ఒకరికి పడదని సెటైర్లు వేశారు. ఎన్నికలకు ముందే విబేధాలు బయటపడ్డాయని విమర్శించారు. దీని ప్రకారం.. ఎన్నికల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతుల కోసం కేంద్రం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందన్నారు.

**తెలుగులో స్పీచ్.. తెలుగు నేతలపై ప్రశంసలు..**
ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని తెలుగులో మాట్లాడుతూ ప్రారంభించారు. నా ఆంధ్ర కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ ప్రారంభించారు. ఇదే సమయంలో సీనియర్ ఎన్టీఆర్, మాజీ ప్రధాని పీవీ నరసింహారావులను స్మరించుకున్నారు. సీనియర్ ఎన్టీఆర్పై ప్రశంసలు కురిపించిన ప్రధాని మోదీ.. ఆయన గొప్ప వ్యక్తి అని కీర్తించారు.

# జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడు



టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగళం సభ లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మూడు ముక్కలాటతో అమరావతిని, రాష్ట్రాన్ని జగన్ భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని ఈ ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని, సహజ వనరులను దోచేసిందని ఆరోపించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ పేరుతో జగన్ దోచేశారని మండ పడ్డారు. గంజాయి, అశాంతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. జగన్ రక్తదాహానికి చిన్నాన్న చనిపోయాడని ఆరోపించారు. ఇద్దరు చెల్లెళ్లు రోడ్డెక్కి మరీ జగన్కు ఓటు వేయొద్దని చెప్తున్నారంటే.. ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఐదేళ్లలో విధ్వంస, అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయన్నారు. జగన్ సర్కార్ పెట్టుబడులను తరిమేసిందని పేర్కొన్న చంద్రబాబు.. ఐదేళ్లలో రోడ్లు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అసలు అభివృఎద్ధే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏపీ చాలా ఇబ్బందుల్లో ఉందని.. కలెక్టరేట్ ఆఫీసు, రైతు బజార్ బిల్డింగ్ లాంటివి కూడా తనఖా పెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం లాంటి ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశారని.. గతంలో ఎప్పుడూ లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశారని విరుచు కుపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేశారు. మనం రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ప్రజలు గెలవాలని, మన బిడ్డలు వెలగాలని, అందుకే ఈ పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు వివరణ ఇచ్చారు. దేశంలో ఎన్డీయేకు 400+ సీట్లు వస్తాయన్న ఆయన.. ఏపీలో 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యత మీదేనని ప్రజల్ని కోరారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలని చెప్పుకొచ్చారు.
ప్రధాని నరేంద్ర మోదీపై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీకి విచ్చేసినందుకు ఐదుకోట్ల ప్రజల తరవున మోదీకి ఆయన స్వాగతం పలికారు. మోదీ ఒక వ్యక్తి కాదని.. భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చుతున్న ఓ శక్తి అని కొనియాడారు. మోదీ అంటే సంక్షేమం, అభివృఎద్ధి, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసమని అన్నారు. ప్రధాన మంత్రి అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో ప్రధాని మోదీ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారన్నారు. తాము నిర్వహించిన ప్రజాగళం సభ రాష్ట్ర పునర్నిర్మాణ సభ అని.. ఇది ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ అని అన్నారు. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటివి చేస్తున్నారని.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో మోదీ పని చేస్తున్నారని చెప్పారు. నోట్ల రద్దు వంటి సంస్కరణలతో ప్రధాని మోదీ భారత్ ముఖచిత్రాన్ని మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. పేదరికం లేకుండా చేయడమే మోదీ కల అని.. ఇందుకు మనమంతా ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలని అన్నారు. వికసిత్ భారత్కు ఇదే సరైన సమయమని.. అందుకు అందరూ అండగా ఉండాలని కోరారు.
ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించేందుకే తమ మూడు పార్టీలు జట్టు కట్టాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరిచ్చే తీర్పే.. రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయిస్తుందని ప్రజల్ని ఉద్దేశించి చెప్పారు. తమ జెండాలు వేరైనా.. అజెండా మాత్రం ఒక్కటేనని నొక్కి చెప్పారు. సంక్షేమం అభివృఎద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ తమ లక్ష్యమని వివరణ ఇచ్చారు.

# మాటల యుద్ధం

● కాంగ్రెస్ సర్కారుపై ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు
● తిప్పి కొట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్, ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. సీఎం రేవంత్ ప్రజాస్వామ్యాన్ని మర్చిపోయి ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డంపెట్టుకొని దౌర్జన్యం చేస్తే, గత పాలకులకు ఏ గతి పట్టిందో అదే గతి పడుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్లో పలు కాలనీ సంఘాలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు ఈటల. ఈ సందర్భంగా రేవంతడ్డి సర్కార్పై సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం చేసిన ఫోన్ ట్యాపింగ్ మాదిరిగానే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నదని ఈటల అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ మెప్పు పొందడానికి బిల్డర్లను, వ్యాపారవేత్తలను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఈటల రాజేందర్ ఆరోపించారు.
అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశ ప్రజలకు ధైర్యాన్ని అందించిన నాయకుడు నరేంద్ర మోడీ అని వ్యాఖ్యానించారు. తనకు మద్దతు ప్రకటించిన పలు కాలనీ సంఘాలకు ఈటల రాజేందర్ ఈ సందర్భంగా కృఎతజ్ఞతలు తెలిపారు. రేవంత్ ఒళ్లు, నోరు దగ్గర పెట్టుకొని వ్యవహరించాలి. ఇవాళ అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు సహించడానికి సిద్ధంగా లేరు అంటూ ఈటల రాజేందర్ హెచ్చరించారు. గతంలో కేసీఆర్ఫోన్ట్యాపింగ్చేసి, రాజకీయ నాయకుల కాల్స్ను ట్యాపింగ్చేశారు. అదే కోవలో ఈనాడు కాంగ్రెస్పార్టీ కూడా వ్యవహరిస్తోందని ఈటల సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణకు మీరే అన్ని అనుకుంటే పొరపాటు. మీపైనా నిఘా పెట్టిన వారు ఉన్నారని వ్యాఖ్యానించారు.

**ఈటెలకు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్**
ఈటల రాజేందర్ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై సీఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు. చిల్లర మాటలు మానుకోవాలని ఆయన ఈటలకు హితవు పలికారు. కేంద్రంలో వాళ్ల ప్రభుత్వమే(బీజేపీ) అధికారంలో ఉన్నందున ఫోన్ ట్యాపింగ్పై విచారణ చేయించాలని రేవంత్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలా తమకు ఆలాంటి అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లు ఏమయ్యారో ప్రజలకు తెలుసన్నారు సీఎం రేవంత్. వినోద్ కుమార్ ఆఫీస్లో రూ.7 కోట్లు



దొరికినందుకు ఈటలకు బాధగా ఉన్నట్లుందని రేవంత్ ఎద్దేవా చేశారు. స్థానికంగా వచ్చిన సమాచారంతోనే పోలీసులు ఆ డబ్బు స్వాధీనం చేసుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్తో కాదని చెప్పారు.
నిన్నటి వరకు ముఖ్యమంత్రిగానే వ్యవహరించిన తాను.. ఇప్పుడు ఎన్నికల నియమావళి రావడంతో ఇవాల్టి నుంచి పీసీసీ చీఫ్గా వ్యవహరించనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇక నుంచి పక్కా రాజకీయాలే చేస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రజాపాలనలో ప్రజాస్వామిక వాదులకు, ఉద్యమకారులకు చోటివ్వండి

● పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ సీట్లను బీసీలకు కేటాయించండి ● తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని కోరిన బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వచ్చే తెలంగాణ పార్లమెంటు ఎన్నికల్లో కనీసం 8 సీట్లను బీసీలకు కేటాయించాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి దీపాదాస్ మున్షీని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. 60 శాతం పై చిలుకు బీసీ జనాభా ఉన్న నిజామాబాద్ కరీంనగర్ మెదక్ జహీరాబాద్ సికింద్రాబాద్ నల్గొండ భువనగిరి మహబూబ్ నగర్ చేవెళ్ల స్థానాలను బీసీలకు కేటాయించి ఉదయపూర్ లో కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 100 రోజుల పాలనలో పేదవర్గాలకు అనుకూలంగా చేపట్టిన కులగణన,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ సమీకృఎత స్వంత భవనాలు, టెట్ , సంబంధిత ఉపాధ్యాయుల నియామకాలు, 30 వేల ఉద్యోగాలు భర్తీ , 37 కార్పొరేషన్ల ఏర్పాటు తదితర ప్రజానుకూల నిర్ణయాలను తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని దాసు సురేశ్ తెలియజేశారు..ఇదే తరుణంలో గడచిన పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసి పలుమార్లు అరెస్టులు కేసులు తమపై వేసుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సహకరించిన ప్రజా, ఉద్యమ సంఘాల నాయకులను సహితం ప్రజాపాలనలో నామినేటెడ్ పదవుల అవకాశాలనిచ్చి వారి నాయకత్వాన్ని ప్రోత్సహించాలని దీపా దాస్ మున్షీని కోరారు.
సామాజిక న్యాయ ఎజెండాను జాతీయ స్థాయిలో ఎంచుకున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలను నిరుత్సాహానికి గురిచేస్తుందన్నారు..అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు కేవలం 22 సీట్లను మాత్రమే కేటాయించి ఉదయపూర్ డిక్లరేషన్కు తిలోదకాలిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ప్రభుత్వం ప్రకటించిన 37 కార్పొరేషన్ల లో కేవలం 13 కార్పొరేషన్లలో మాత్రమే బీసీలకు అవకాశమివ్వడం బీసీలను ఒకింత విస్మయానికి గురిచేసిందన్నారు., బీసీలకు తమ జనాభా శాతంమేరకు అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్లో సీట్లు



దక్కక , నామినేటెడ్ పదవుల్లో కూడా జరుగుతున్న అన్యాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలలోని ఉపకులాలకు సహితం వారి జనాభా ఆధారంగా ప్రత్యేక ఫెడరేషన్లను , కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు ఎస్టీలకు డిప్యూటీ సీఎంగా అవకాశం కల్పించి ఈ వర్గాలను గౌరవించాలన్నారు.ఆదివారం జరిగే కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో ఈ అంశాన్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకొని బిసి అభ్యర్థులకు సహకరిస్తామని దీపాదాస్ మున్షీ దాసు సురేశ్ కుతెలిపారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండు డి.ఏ. లు విడుదల

● జీఓ ఎమ్మెస్ నెంబర్ 28 మరియు 30 ద్వారా ఉత్తర్వులతో మంజూరు
● హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె . ఓబుళపతి
● ఎపి వైయస్ఆర్ టిఎఫ్ వర్గాల్లో హర్షాతిరేకం



అమరావతి:ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2 డిఎ లు విడుదల చేశారు. 2024 ఏప్రిల్ నెల జీతంతో 3. 64 శాతం డిఏ మరియు 2024 జులై నెల జీతంతో 3.64 శాతం విడుదల చేస్తూ ప్రభుత్వం జీఓ మెస్ నెంబర్ 28 30 ఉత్తర్వుల ద్వారా మంజూరు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె . ఓబుళపతి హర్షం వ్యక్తంచేశారు. మరియు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతి ముఖ్యమంత్రి వర్యులు వై .యస్. జగన్ మోహన్ రెడ్డి కి థాంక్స్ సియం జగన్ సార్ అని కె . ఓబుళపతి హృఎదయపూర్వక కృఎతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

## భువనగిరి పార్లమెంట్ (కాంగ్రెస్) బరిలో కైలాష్

● తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర ● బడుగు బలహీన వర్గాల నేపథ్యం ● ఎంత ఎదిగినా ఒదిగుండే నైజం ● అహంకారం ఆధిపత్యంపై ఎక్కుపెట్టిన బాణం ● నిరంతరం ప్రజా ఉద్యమాలపై అధ్యయనం ● దామాషా ప్రకారం బడుగులకు న్యాయం జరగాలని పోరాట తత్వం ● ప్రజల సమస్యలను విస్మరించిన ప్రభుత్వంపై నిలదీసే తత్వం ● పున్న కైలాష్ నేత నేపథ్యం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ యువకిశోరం వున్న కైలాస్ నేత భువనగిరి పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నిరంతరం ప్రజల కోసం కష్టపడి పని చేసే బహుజన ముద్దుబిడ్డ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్నారు. ఆయనే వున్న కైలాష్ నేత. తొలితరం తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన అధ్యక్షుడు, మంత్రి పదవిని సైతం గడ్డిపచతో సమానంగా విసిరిపరేసిన ధీరుడు, నిజాం నిరంకుశ పాలన పై సమర శంఖం మోగించిన అభ్యుదయ భావజాల వ్యాప్తికి నిరంతరం కృఎషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వారసునిగా రాజకీయ అరంగేట్రం చేసి భువనగిరి కోట నుండి పార్లమెంట్లో గళం వినిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. వున్న కైలాష్ నేత. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ భువనగిరి నుండి శాసనసభ్యులు గెలుపొంది రాష్ట్ర మంత్రివర్గంలో కీలక భూమిక పోషించారు. ముఖ్యమంత్రి అవకాశం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే ఏకైక ఎజెండాగా నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ.



ఆయన బాటలోనే మునుగోడు నియోజకవర్గం చెందిన వున్న కైలాష్ నేత ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ క్షేత్రంగా భావించి మలి విడత తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో పేదవాడికి పిడికెడు అన్నం పెట్టి ఆపదలో ఉన్నవారికి ఆదుకునే పార్టీ కాంగ్రెస్ అని నమ్మి, తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్నారు వున్న కైలాష్ నేత. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం నిరంకుశ పాలన కొనసాగించిన వారసత్వంగా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ అప్పటి ప్రభుత్వానికి టార్గెట్ అయ్యాడు. ఎన్నో అవమానాలు, ఎన్నో అవరోధాలు స్వరాష్ట్రంలో సైతం ఇంత అన్యాయమా అంటూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రశ్నించే గళంగా, నిలదీసే ధీరునిలా పోరాటం చేశారు. అయితే వున్న కైలాష్ నేత మునుగోడు నియోజకవర్గం చెందిన నాయకుడు కావడం గతంలో ఆ నియోజకవర్గము నుండి పలుమార్లు పలు రాజకీయ పార్టీల పక్షాన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాయకులకు టికెట్ ఖరారు చేశారు. కానీ వారు గెలుపు దగ్గరికి వచ్చి పరాజ పాలయ్యారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలకు ముందు మునుగోడు ఎమ్మెల్యే గ ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వున్న కైలాష్ నేత తనకు మునుగోడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరారు కోరారు. తనకు టికెట్ కేటాయించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై తాను పూర్తి మద్దతు ప్రకటించి పార్టీ అభ్యర్థి గెలుపు కృఎషి చేశారు. పార్టీ ఓడిపోయినప్పటికీ ఉన్న కైలాష్ నేత నమ్మిన సిద్ధాంతం ప్రకారం బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాన్ని మాత్రం ఆపలేరు. అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల లో బీసీ సామాజిక వర్గంలో అత్యధిక ఓటర్లు ఉన్న పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తనాకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టికెట్ ఖరారు చేయాలని కోరుతున్నారు. పార్టీ అధిష్టానం వున్న కైలాష్ నేతకు టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని అన్ని వర్గాల ప్రజలు కరాకండిగా చెబుతున్నారు.

## చెప్పేవి శ్రీరంగ నీతులు చేసివి చెండాలమైన పనులు

● సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉంది ● బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్టీలు మారితే రాళ్లతో కొట్టాలన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే జాయిన్ చేసుకుంటున్నాడు. గతంలో చట్టబద్ధంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల ఇంటి ఎదుట చావు డప్పు కొట్టిన రేవంత్ ఇవుడు ఇలా చేయడం సిగ్గుచేటన్నారు..ముఖ్యమంత్రి హోదాలో చిల్లర పనులు చేస్తున్నారు. పార్టీ మారిన వారికి రాజ్యాంగ బద్ధంగానే చావుదెబ్బ తీస్తాం అని అన్నారు. డిస్ క్వాలిఫికేషన్ పిటిషన్ వేస్తాం అని స్పష్టం చేశారు.
గతంలో దానం నాగేందర్ ను బీడీలు అమ్ముకునే వ్యక్తి అన్నారు ఆదివారం గాంధీభవన్ లో నాగేందర్ తో బీడీలు అమ్మిస్తావా రేవంత్?? దానం... గతంలో కాంగ్రెస్ ను వదిలినప్పుడు బీసీలకు కాంగ్రెస్ లో ప్రాధాన్యం లేదు అన్నారు. మళ్ళీ ఏ ముఖంతో మళ్ళీ కాంగ్రెస్ చెంతకు చేరావని ప్రశ్నించారు. 119 సీట్లలో 60 సీట్లు బీసీలకు ఇచ్చారని కాంగ్రెస్ పోయారా దానం ? పార్టీ మారిన అందరినీ రాళ్లతో కొడుతావ రేవంత్ రెడ్డి..? పార్టీ ఫిరాయింపుల కాదు ప్రజల నమ్మకం నిలువుకో రేవంత్ అని స్పష్టం చేశారు.






**ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలక భూమిక పోషించే 'ఎన్నికల ప్రవర్తనా నియమావళి' కి 1960లో అడుగులు పడ్డాయి. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన ఎన్నికల సంఘం.. నేడు పోలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. ఈసీ ప్రకటన వెంటనే దేశవ్యాప్తంగా 'ఎన్నికల నియమావళి' అమల్లోకి వస్తుంది. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలక భూమిక పోషించే ఈ నియమావళికి 1960లోనే అడుగులు పడ్డాయి. కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తొలిసారి వీటికి బీజం పడింది. ప్రస్తుతం లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న వేళ 60ఏళ్ల 'నియమావళి' ప్రస్థానాన్ని పరిశీలిస్తే..**

ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు అనుసరించాల్సిన విధివిధానాలకు సంబంధించి భాగస్వామ్య పక్షాల ఏకాభిప్రాయంతో రూపొందించిన నిబంధనల స్వరూపమే 'మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్' (%వీజజ%). సక్రమంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ జరగడమే దీని ముఖ్య ఉద్దేశం. అధికార పార్టీ.. ప్రభుత్వ యంత్రాంగం, ఆర్థిక వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడం కూడా దీని లక్ష్యం. ఎన్నికల సంఘం షెడ్యూల్ (%జుశ్రీవషఆశీఅ రాఎష్ట్రవసబశ్రీవ%) ప్రకటించడం మొదలు.. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు 'ప్రవర్తనా నియమావళి' నిబంధనలు అమలులో ఉంటాయి. కానీ, వీటికి ఎలాంటి చట్టబద్ధత లేదు. అయినప్పటికీ దీనికి ఉన్న ప్రాముఖ్యాన్ని సుప్రీం కోర్టు (%ూబజూతీవఎవ జశీబతీ%) పలు సందర్భాల్లో సమర్థించింది. కోడ్ ఉల్లంఘిస్తే.. దర్యాప్తు జరిపి, శిక్ష విధించడానికి ఎన్నికల సంఘానికి పూర్తి అధికారం ఉందని స్పష్టం చేసింది.

## 'మినిమమ్ కోడ్ ఆఫ్ కండక్ట్'తో మొదలై..

దేశంలో 1968-69లో జరిగిన మధ్యంతర ఎన్నికల సమయంలో 'మినిమమ్ కోడ్ ఆఫ్ కండక్ట్' పేరుతో సెప్టెంబర్ 26, 1968న ప్రవర్తనా నియమావళిని తొలిసారి జారీ చేసింది. 'ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల పాత్ర, బాధ్యతలు: ఎన్నికల ప్రచార సమయంలో కనీస ప్రవర్తనా నియమావళి పాటించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి' అనే పేరుతో దీన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత 1972, 1982, 1991, 2013లో నియమావళిని సవరించారు. అధికారంలో ఉన్న పార్టీల తీరుపై పర్యవేక్షణ అంశాన్ని 1979లో చేర్చారు. "ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రస్తుత రూపం సంతరించుకోవడానికి 60 ఏళ్లు పట్టింది. 1960లో కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తొలిసారి దీన్ని అమలుచేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రవర్తించాల్సిన నియమాల రూపకల్పనతో దీనికి బీజం పడింది" అని భారత్‌లో ఎన్నికల ప్రయాణానికి సంబంధించి ఈసీ ప్రచురించిన "లీప్ ఆఫ్ ఫెయిత్ " పుస్తకంలో పొందుపరిచారు.

## కమిటీ సిఫార్సులు..

ప్రవర్తనా నియమావళికి చట్టబద్ధత కల్పించాలంటూ 2013లో ఓ పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. తద్వారా ఎన్నికల సంఘం తన అధికారాలను సమర్థంగా వినియోగించుకునేందుకు ఎటువంటి అడ్డంకులు ఉండవని పేర్కొంది. ఎన్నికలను ప్రకటించినప్పుడు కాకుండా నోటిఫికేషన్ విడుదలైనప్పటినుంచి కోడ్ అమలులోకి తేవడం, అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితిపై మరింత స్పష్టత తెచ్చేందుకు సవరణ చేయడం, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎన్నికల వివాదాలను 12 నెలల్లో పరిష్కరించడం, ఎన్నికైన ఆరు నెలల్లోగా స్వతంత్ర ఎంపీలు ఏదైనా రాజకీయ పార్టీలో చేరడం వంటివి సవరణలను సూచించింది.



"ఒక్కో రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఒక్కో విధంగా బలప్రదర్శన చేస్తాయి. ఈ విషయం మాకూ తెలుసు. కొన్ని రాష్ట్రాల్లో ధన ప్రవాహం అనూ హ్య రీతిలో ఉంటుంది. మరి కొన్ని రాష్ట్రాల్లో కొన్ని పార్టీలు బల ప్రదర్శన చేస్తుంటాయి. వీటిపై ఈసీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలను గమనిస్తుం టాం. జిఎస్‌టి , ఎన్‌పిసిఐ లాంటి సంస్థలు, ఇతరత్రా ఏజెన్సీలు, బ్యాంక్‌లు అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై తప్పకుండా నిఘా పెడతాయి"


**– రాజీవ్ కుమార్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్**


## ఉల్లంఘిస్తే చర్యలు..

నియమావళికి చట్టబద్ధత కల్పిచేందుకు మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషీ.. తన పదవీకాలంలో తీవ్రంగా కృషి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసీ ప్రకారం, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రచారానికి తమ అధికారాలను ఉపయోగించుకోకూడదని ఎన్నికల నియమావళి స్పష్టంగా చెబుతుంది. మంత్రులు, ఇతర ప్రభుత్వ అధికారులు ఏ రూపంలోనూ ఆర్థిక నిధులు ప్రకటించలేరు. అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఓటరును ప్రభావితం చేసే ఏ ప్రాజెక్టు, పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రకటించకూడదు. మంత్రులు కూడా ప్రచారం కోసం అధికారిక యంత్రాంగాన్ని ఉపయోగించకూడదు.

## ఆంక్షలు - నిషేధాలు

ప్రభుత్వ ఖర్చుతో మంత్రులు ఎన్నికల ర్యాలీలు నిర్వహించ కూడదు. ఈ సమయంలో మంత్రులు కూడా తమ నివాసం నుంచి కార్యాలయానికి వెళ్లేందుకు మాత్రమే ప్రభుత్వ వాహనాలను వినియోగించుకోవచ్చు. ఎన్నికల ర్యాలీలు, పర్యటనలకు ఉపయోగించరాదు.ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత.. ఏ రాజకీయ పార్టీకి ప్రయోజనం కలిగించే ఏ కార్యక్రమంలోనైనా ప్రజా ధనాన్ని ఉపయోగించకూడదు. ప్రభుత్వ ప్రకటనలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వంటి అన్నిరకాల కార్యక్రమాలు ఆగిపోతాయి. అయితే.. కొన్ని పనులు ఇప్పటికే ప్రారంభించి ఉంటే, వాటిని కొనసాగించవచ్చు.





అది కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మాత్రమే చేయాల్సి ఉంటుంది.దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా లేదా ఏదైనా మతపరమైన స్థలాన్ని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించకూడదు.

ప్రవర్తనా నియమావళి ప్రకారం, ప్రభుత్వం ఏ ప్రభుత్వ అధికారిని, ఉద్యోగిని బదిలీ చేయడం, పోస్టింగ్ ఇవ్వడం చేయరాదు. బదిలీ చాలా ముఖ్యమైనవి అయితే.. ఎన్నికల సంఘం నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.మీటింగ్ నిర్వహించడం, ఊరేగింపు నిర్వహించడం, పబ్లిక్ లేదా ప్రైవేట్ ప్రదేశంలో లౌడ్ స్పీకర్లను ఉపయోగించే ముందు స్థానిక పోలీసు అధికారుల నుండి రాతపూర్వక అనుమతి పొందడం అవసరం. రాత్రి 10.00 నుంచి ఉదయం 6.00 గంటల మధ్య లౌడ్ స్పీకర్లను ఉపయోగించరాదు.

## ఉల్లంఘిస్తే ఏమవుతుంది

ఏదైనా రాజకీయ పార్టీ లేదా దాని అభ్యర్థి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే, అప్పుడు ప్రచారం చేయకుండా నిషేధించవచ్చు. అభ్యర్థి ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించే అధికారం ఈసీకి ఉంటుంది. ఇది మాత్రమే కాదు.. అవసరమైతే అభ్యర్థిపై క్రిమినల్ కేసు కూడా దాఖలు చేయవచ్చు. జైలుకు కూడా వెళ్లే నిబంధన కూడా ఉంది




## ఆర్థిక లావాదేవీలపై దృష్టి

ఎన్నికల సమయంలో జరిగే ఆర్థిక లావాదేవీలపై నిఘా పెడతామని తేల్చి చెప్పారు. ఓ సంచలన ప్రకటన కూడా చేశారు. లావాదేవీలపై నిఘాలో భాగంగా బ్యాంక్‌లన్నింటికీ రోజువారీ %ూబంజూఱఎఱశీబం ుతీఖఅం-ఖష్ఱశీఅ =వజూశీతీం (ూు=%)లు సమర్పించేలా ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ఈసీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇదే తొలిసారి. అనుమానిత ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలను బ్యాంక్‌లు ఈసీకీ వెల్లడించాలని రాజీవ్ కుమార్ తేల్చి చెప్పారు. ఎన్నికల్లో ధనబలాన్ని తగ్గించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఎన్నికల ప్రక్రియని పారదర్శకంగా నిర్వహించడమే తమ లక్ష్యం అని వెల్లడించారు.

ఎన్నికల సమయంలో డబ్బులు, మద్యం పంచడం, ఉచిత హామీలివ్వడం, డ్రగ్స్ సరఫరా చేయడం లాంటి వాటిని పూర్తి స్థాయిలో కట్టడి చేస్తామని ఈసీ స్పష్టం చేసింది. ఇష్టారీతిన ఉచితంగా ఏది పడితే అది పంపిణీ చేయడాన్నీ అడ్డుకుంటామని తేల్చిచెప్పింది. ఇందుకోసం ప్రత్యేక ఏజెన్సీలు ఉన్నట్టు తెలిపింది. అటు ఆన్‌లైన్‌లో జరిగే నగదు బదిలీలపైనా నిఘా పెట్టనుంది. సూర్యాస్తమయం తరవాత బ్యాంక్‌లకు సంబంధించిన క్యాష్ వ్యాన్‌లూ తిరిగేందుకు వీల్లేకుండా ఈసీ ఆంక్షలు విధించింది. నాన్ షెడ్యూల్డ్ ఛార్టర్డ్ ఫ్లైట్స్‌లో తనిఖీలు చేపట్టనుంది.

## దేశవ్యాప్తంగా ఓటర్లు ఇలా..

దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. దేశవ్యాప్తంగా 97 కోట్ల ఓటర్లు నమోదు చేసుకున్నారు. ఓటింగ్ కోసం దేశవ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు వివరించారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు.




మరో అయిదు రోజుల్లో ఐపీఎల్ సందడి మొదలుకానుంది. 16 ఏళ్లుగా అందని ద్రాక్షగా మిగిలిన టైటిల్ కలను ఈ సారి అయినా దక్కించుకోవాలని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కసిగా బరిలోకి దిగుతుంది. మార్చి 22న చెపాక్ వేదికగా ప్రారంభ మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో ఆర్సీబీ తలపడనుంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా బెంగళూరు జట్టు గురించి మాట్లాడాడు. ఆటగాళ్ల బలాబలాల గురించి విశ్లేషించాడు. విదేశీ ఆల్రౌండర్లు కామెరూన్ గ్రీన్, విల్ జాక్స్ రాకతో ఆర్సీబీ బలోపేతంగా మారిందని అన్నాడు. గ్రీన్ ఆర్సీబీకి దొరికిన మరో అస్త్రమని పేర్కొన్నాడు. ట్రేడింగ్లో ముంబై ఇండియన్స్ నుంచి గ్రీన్ ఆర్సీబీ జట్టుకు వచ్చిన సంగతి తెలిసిందే.

"ఆర్సీబీ జట్టులో బ్యాకప్గా విల్ జాక్స్ కూడా ఉన్నాడు. ఇప్పుడు వాళ్ల వద్ద

## ఆర్సీబీకి మరో కొత్త ఆయుధం దొరికింది

ఎన్నో ఆప్షన్లు ఉన్నాయి. ఆర్సీబీలో టాప్ 5-6లో మంచి ఆటగాళ్లు ఉన్నారు. డుప్లెసిస్, విరాట్ కోహ్లి గత సీజన్లో నిలకడగా పరుగులు సాధించారు. మాక్స్వెల్ కూడా ఇప్పుడు నిలకడగా ఆడుతున్నాడు. మాక్సీ గొప్ప ప్లేయర్. ఇంకా బెంగళూరులో గ్రీన్ కూడా వచ్చాడు. అతడో గన్ లాంటి వాడు"

"ఆర్సీబీ బ్యాటింగ్ స్ట్రాంగ్గా ఉంది. మొదట డుప్లెసిస్, కోహ్లి వస్తారు. ఆ తర్వాత మాక్స్వెల్ లేదా రజత్ పటిదార్తో కామెరూన్ రంగంలోకి దిగుతాడు. ఈ అయిదుగురు గన్ బ్యాటర్స్. టెస్టుల్లో రజత్ పటిదార్ ఫామ్లో లేదని అనుకోవచ్చు. అది పెద్ద విషయమేమికాదు. చిన్నస్వామి స్టేడియంలో అడుగుపెడితే ఫామ్ను తిరిగి పొందుతారు" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. అయితే ఆర్సీబీ బౌలింగ్ కాస్త ఆందోళన కలిగిస్తోంది. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ బౌలర్ జట్టులో ఎవరూ లేరు. వేలంలో రూ.11.50 కోట్లు కుమ్మరించి తీసుకున్న అల్జారి జోసెఫ్ కొత్తబంతితో పవర్ప్లేలో సత్తాచాటుతాడు. మరి చివర్లో ప్రత్యర్థి స్కోరుబోర్డును కంట్రోల్ చేసే ఆర్సీబీ బౌలర్లు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. బెంగళూరు స్పిన్ కూడా బలహీనంగా ఉంది. ఆర్సీబీ: డుప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, రజత్ పటిదార్, మాక్స్వెల్, కామెరూన్ గ్రీన్, దినేశ్ కార్తీక్, విల్ జాక్స్, టామ్ కరన్, టాప్లీ, ఫెర్గూసన్, అల్జారి జోసెఫ్ మహ్మద్ సిరాజ్, సుయాశ్ ప్రభుదేశాయ్, అనూజ్ రావత్, యశ్ దయాల్, ఆకాశ్ దీప్, సౌరభ్ చౌహాన్, లొమ్రార్, కర్ణ్ శర్మ, స్వప్నిల్ సింగ్, మయాంక్ దాగర్, మనోజ్ భండగె, హిమాంశు శర్మ, వైశాఖ్, రాజన్ కుమార్

# ఐపీఎల్ వేదిక మార్పుపై కీలక ప్రకటన




సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. లోక్సభ స్థానాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఏడు దశల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభమవుతుంది. జూన్ 1న ఏడో విడత ఓటింగ్ జరుగుతుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి ఉంటుంది. అయితే ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ను విదేశాల వేదికగా నిర్వహిస్తారనే కథనాలు వస్తున్నాయి. మార్చి 22 నుంచి ప్రారంభంకానున్న ఐపీఎల్ 17వ సీజన్లో తొలి 21 మ్యాచ్లకు ఇప్పటికే బీసీసీఐ షెడ్యూల్ విడుదల చేసింది. తర్వాత మ్యాచ్లను యూఏఈ వేదికగా నిర్వహిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కథనాలపై ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పందించాడు. ఆ వార్తలన్నీ అవాస్తమని అరుణ్ ధుమాల్ కొట్టిపారేశాడు. ఐపీఎల్ 17వ సీజన్ మొత్తం భారత్లోనే నిర్వహిస్తామని స్పష్టం చేశాడు. "ఐపీఎల్ మ్యాచ్లను ఎక్కడకి మార్చట్లేదు. మిగిలిన మ్యాచ్ల షెడ్యూల్ను త్వరలోనే ప్రకటిస్తాం" అని అరుణ్ ధుమాల్ తెలిపాడు. ఐపీఎల్ షెడ్యూల్పై బీసీసీఐ సెక్రటరీ జై షా కూడా స్పందించాడు. ఐపీఎల్ ఎక్కడికీ తరలిపోదని, మిగతా ఐపీఎల్ మ్యాచ్ల షెడ్యూల్ను త్వరలోనే విడుదల చేస్తామని జై షా పేర్కొన్నాడు. కాగా, ఎన్నికల షెడ్యూల్ను అనుసరించి మిగతా మ్యాచ్లను షెడ్యూల్ చేయాలని ఐపీఎల్ నిర్వాహకులు ప్లాన్ చేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఐపీఎల్ను భారత్లో నిర్వహించారు. అప్పుడు మార్చి 23 నుంచి మే 12 వరకు ఐపీఎల్ 2019 సీజన్ జరగ్గా.. ఎన్నికలు ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు జరిగాయి. ఆ సీజన్ మాదిరే ఈ సారి ఐపీఎల్ను పూర్తి చేయాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ముంబై ఇండియన్స్కు బ్యాడ్ న్యూస్..



మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ మొదలుకానున్న సంగతి తెలిసిందే. చెపాక్ వేదికగా జరగనున్న తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. అయితే ఐపీఎల్-2024 సీజన్ ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్కు బిగ్ షాక్ తగలింది. ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంక గాయపడ్డాడు. ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్లకు అతడు దూరం కానున్నాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో మధుశంకను ముంబై ఇండియన్స్ రూ.4.60 కోట్లకు సొంతం చేసుకుంది. అయితే బంగ్లాదేశ్తో జరిగిన రెండో వన్డేలో మధుశంకకు గాయమైంది. తొడకండరాల సమస్యతో మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడాడు. 6.4 ఓవర్లు బౌలింగ్ వేసి రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. అయితే ఇవాళ స్కానింగ్లో మధుశంకకు తొడకండరాల గాయం తీవ్రత తెలిసింది. దీంతో బంగ్లాదేశ్ పర్యటన నుంచి అర్ధంతరంగా స్వదేశానికి బయల్దేరాడు. కొన్నిరోజుల పాటు శ్రీలంకలోనే ఉండి చికిత్స తీసుకోనున్నాడు. ఈ నేపథ్యంలో అతడు ఐపీఎల్లో పాల్గొనడంపై స్పష్టత లేదు. అతడు ఐపీఎల్ మొత్తానికి దూరమయ్యే అవకాశాలూ ఉన్నాయి. 23 ఏళ్ల మధుశంక వన్డే వరల్డ్ కప్లో అద్భుత ప్రదర్శన చేశాడు. 9 మ్యాచ్ల్లోనే 21 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచకప్-2023లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్గా నిలిచాడు. అందుకే వేలంలో అతడికి భారీ డిమాండ్ వచ్చింది. భారత్లోని పిచ్లపై ఈ ఎడమచేతి వాటం పేసర్ రాణిస్తాడని ముంబై ఇండియన్స్ భారీ మొత్తాన్ని చెల్లించి సొంతం చేసుకుంది. అయితే ముంబై ఇండియన్స్ మరో విదేశీ ఫాస్ట్ బౌలర్ కొయెట్జీ కూడా ఈ సీజన్లో పాల్గొనడం సందేహాలు నెలకొన్నాయి. దక్షిణాఫ్రికా యువ సంచలనం కొయెట్జీ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. గజ్జల్లో గాయంతో అతడు ఆటకు దూరమై దాదావు మూడు నెలలు అయ్యింది. కొయెట్జీ గాయం గురించి ముంబై ఇండియన్స్ వైద్య సిబ్బంది ఆరాతీస్తుంది. కాగా, వన్డే వరల్డ్ కప్లో కొయెట్జీ ఎనిమిది మ్యాచ్ల్లో 20 వికెట్లు పడగొట్టాడు. ఈ ఇద్దరూ విదేశీ ఫాస్ట్ బౌలర్లు ఐపీఎల్కు దూరమైతే ముంబైకి తీవ్ర ప్రతికూలాంశంగా మారుతుంది.

# కమిన్స్ను ఎలా సెలక్ట్ చేసింది?



గత ఐపీఎల్ సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేసింది. పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఆ దెబ్బతో ఎస్ఆర్హెచ్ ఫ్రాంచైజీ దిద్దుబాటు చర్చలు వేగవంతం చేసింది. ఐపీఎల్ మినీ వేలంలో ఆటగాళ్లపై రూ.కోట్లు కుమ్మరించింది. కెప్టెన్ను మార్చింది. జెర్సీని కూడా ఛేంజ్ చేసింది. ఈ సారి టైటిల్ సాధించాలని కసిగా ఐపీఎల్ 17వ సీజన్లో బరిలోకి దిగుతుంది.


అయితే సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్గా ప్యాట్ కమిన్స్ను నియమించడంపై టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. కమిన్స్ రాణించిన వన్డే వరల్డ్ కప్, టెస్టు ఛాంపియన్ షిప్ రెండూ భిన్నమైన ఫార్మాట్లని, టీ20 ఫార్మాట్ ప్రత్యేకమైనదని తెలిపాడు. కాగా, ఈ సీజన్లో కమిన్స్ రాణించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు.

గతేడాది వన్డే వరల్డ్ కప్, టెస్టు ఛాంపియన్షిప్లను కమిన్స్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అందుకే ఈ ఆస్ట్రేలియా కెప్టెన్ కోసం సన్రైజర్స్ హైదరాబాద్ రూ. 20.50 కోట్లు ఖర్చు పెట్టింది. బౌలింగ్తో పాటు బ్యాటింగ్ చేసే సత్తా ఉండటంతో కెప్టెన్గా నియమించింది. గత సీజన్లో ఎస్ఆర్హెచ్ను నడిపించిన ఎయిడెన్ మార్క్రమ్కు బదులుగా కమిన్స్కు సారథి బాధ్యతలు అందించింది.

"అంతర్జాతీయ క్రికెట్లో వన్డే వరల్డ్ కప్, టెస్టు ఛాంపియన్షిప్ సాధించి జోరు మీదున్న కమిన్స్పై సన్రైజర్స్ హైదరాబాద్ అంచనాలు పెట్టుకుంది. అయితే ఐపీఎల్లో కమిన్స్ గణాంకాలు అంత గొప్పగా లేవు. దాదావు ఎనిమిదన్నర ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. నాణ్యమైన ఫాస్ట్ బౌలర్ అయిన కమిన్స్కు అంత ఎక్కువ ఎకానమీ రేటు ఉండకూడదు. ఈ సీజన్లో దాన్ని తగ్గిస్తాడనుకుంటున్నా""తమకు దూరమైన విజయాలని కమిన్స్ తిరిగి అందిస్తాడని సన్రైజర్స్ హైదరాబాద్ ఆశలు పెట్టుకుంది. అయితే నా అభిప్రాయం ప్రకారం వన్డే, టెస్టు క్రికెట్తో పోలిస్తే టీ20 క్రికెట్ భిన్నమైనదిగా భావిస్తున్నాను" అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు. ఐపీఎల్లో 42 మ్యాచ్లు ఆడిన కమిన్స్ 45 వికెట్లు పడగొట్టాడు. 8.54 ఎకానమీ రేటుతో బౌలింగ్ చేశాడు. బ్యాటింగ్ విషయానికొస్తే 18 సగటుతో 379 పరుగులు చేశాడు. కాగా, మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది.

## పాక్లో ఆ చెత్త సంస్కృతితో భయపడుతున్నాం : నసీమ్ షా

పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ నసీమ్ షా సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాక్ జట్టులో ఉన్న ఆటగాళ్లందరూ తమ స్థానాలపై అభద్రతా భావంతో ఉన్నారని పేర్కొన్నాడు. ఏ ప్లేయర్కూ జట్టులో గ్యారెంటీ లేదని పాకిస్థాన్ క్రికెట్ బోర్డును నషీమ్ షా విమర్శించాడు. ఆసియా కప్లో గాయపడిన నసీమ్ షా వన్డే వరల్డ్ కప్కు దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలకు కూడా నసీమ్ అందుబాటులో లేడు. ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్తో తిరిగి రీఎంట్రి ఇచ్చాడు. అయితే గాయం తర్వాత తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి నసీమ్ షా మాట్లాడాడు. "నిజాయతీగా చెప్పాలంటే జట్టులో ప్రధాన ఆటగాళ్లు కూడా విరామం తీసుకోవాలంటే భయపడుతున్నారు. అలసిపోయినప్పటికీ, బ్రేక్ అవసరమైనప్పటికీ తమ శరీరాలకు విశ్రాంతి ఇవ్వట్లేదు. ఎందుకంటే పాకిస్థాన్ క్రికెట్లో ఓ సంస్కృతి ఉంది. ఓ యువ ప్లేయర్ జట్టులోకి వచ్చి ఒకటి లేదా రెండు మ్యాచ్లో చక్కని ప్రదర్శన చేస్తే.. బ్రేక్ తీసుకున్న ఆటగాళ్లు జట్టులో తమ స్థానాన్ని శాశ్వతంగా




కోల్పోయే ప్రమాదం ఉంది. ఆ స్థానాలను యువఆటగాళ్లతో భర్తీ చేస్తుంటారు""ఈ భయంతో ఆటగాళ్లు విశ్రాంతి కూడా తీసుకోలేకపోతున్నారు. ఎందుకంటే ఒకవేళ బ్రేక్ తీసుకుంటే కెరీర్ ముగిసిపోతుందేమో అని భయం. కానీ ఇతర దేశాల్లో ఇలా ఉండదు. ఓ ప్రధాన ఆటగాడు ఏదైనా కారణంతో ఆటకు దూరమైనా జట్టులో అతడి స్థానానికి ధోకా ఉండదు. రెండు మూడు మ్యాచ్లో ప్రదర్శన చేసిన ఆటగాడితో అతని స్థానాన్ని భర్తీచేయరు" అని యువ పేసర్ నసీమ్ షా పేర్కొన్నాడు. 21 ఏళ్ల నసీమ్ షా పాకిస్థాన్ తరవున 17 టెస్టులు, 14 వన్డేలు, 19 టీ20లు ఆడాడు. 2019లో అరంగేట్రం చేసిన నసీమ్ జట్టులో కీలక పేసర్గా ఎదిగాడు. టెస్టుల్లో 51 వికెట్లతో సత్తాచాటాడు. వన్డేల్లో 32, టీ20ల్లో 15 వికెట్లు పడగొట్టాడు. వన్డే వరల్డ్ కప్లో నసీమ్ షాపై ప్రధాన పేసర్గా పాకిస్థాన్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆసియాకప్లో అతని భుజానికి గాయమైంది.

# హార్ధిక్పై నెహ్రా ఆసక్తికరమైన వ్యాఖ్యలు

● ముంబైకి వెళ్లొద్దని ఒప్పించే ప్రయత్నం ఎప్పుడూ చేయలేదన్న మాజీ క్రికెటర్ ● గతంలో ఆడిన జట్టుకే వెళ్లడంతో అడగలేదన్న ఆశిష్ నెహ్రా ● శుబ్మన్ గిల్ కెప్టెన్గా ఎదగడానికి సహకరిస్తామని వెల్లడి




ఐపీఎల్లో గత రెండు సీజన్లలో గుజరాత్ టైటాన్స్కు కెప్టెన్గా వ్యవహరించిన టీమిండియా స్టార్ క్రికెటర్ హార్ధిక్ పాండ్యా ఈ ఏడాది సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టుకు సారథ్యం వహించనున్నాడు. ఈ మేరకు ప్రత్యేక విధానంలో పాండ్యాను ముంబై ఇండియన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హార్ధిక్ పాండ్యా ముంబై జట్టుకి తరలి వెళ్లడంపై గుజరాత్ కోచ్ ఆశిష్ నెహ్రా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు.

గుజరాత్ జట్టుకే ఆడాలంటూ హార్ధిక్ పాండ్యాను ఎప్పుడూ ఒప్పించే ప్రయత్నం చేయలేదని తెలిపాడు. అయితే ఈ ఏడాది ఐపీఎల్లో ఆల్రౌండర్ అనుభవాన్ని జట్టు కోల్పోనుందని భావించానని వెల్లడించాడు. పాండ్యా మరేదైనా ఫ్రాంచైజీకి వెళ్లి ఉంటే అతడిని ఆపగలిగేవాడిని, కానీ ఇంతకుముందు 5-6 ఏళ్లపాటు ఆడిన జట్టుకు వెళ్లాడని పేర్కొన్నాడు. ఆటగాళ్లు ఎంత ఆడితే అంత అనుభవం వస్తుందని, పాండ్యా అనుభవం ఉన్న ఆటగాడని అన్నాడు. ఏ ఆటలోనైనా ముందుకు సాగాల్సిందేనని, అనుభవాన్ని కొనుగోలు చేయలేమని వ్యాఖ్యానించాడు. హార్ధిక్ పాండ్యా, గాయం కారణంగా దూరమైన పేసర్ మహ్మద్ షమీ వంటి ఆటగాళ్ల లోటుని భర్తీ చేయడం అంతసులువు కాదని పేర్కొన్నాడు. అయితే గుజరాత్ టైటాన్స్ జట్టు కొత్త పాఠాలు నేర్చుకునే సమయం ఆసన్నమైందని, జట్టు ముందుకు సాగుతుందని నెహ్రా ఆశాభావం వ్యక్తం చేశాడు. శనివారం అహ్మదాబాద్లో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. పాండ్యాను ఆపడానికి ప్రయత్నించారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆయన ఈ సమాధానం ఇచ్చారు. మరోవైపు శుభ్మాన్ గిల్ కెప్టెన్గా ఎదగడానికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నాడు. కాగా గుజరాత్ టైటాన్స్కి గత రెండు సీజన్లలో పాండ్యా సారథ్యం వహించాడు. గతేడాది రన్నరప్గా నిలవగా.. అంతక్రితం ఏడాది ఛాంపియన్గా అవతరించిన విషయం తెలిసిందే.

## ఐపీఎల్పై బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వ్యాఖ్యలు



ఐపీఎల్ ముఖ్యమైనదే కానీ టీ20 వరల్డ్ కప్-2024 జట్టు ఎంపికకు ప్రామాణికం కాదని బీసీసీఐ సెలక్టర్ అజిత్ అగార్కర్ అన్నారు. గతంలో భారత టీ20 జట్టు ఎంపికలో ఐపీఎల్లో ఆటగాళ్ల ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని అగార్కర్ చెప్పినట్టుగా హిందుస్థాన్ టైమ్స్ కథనం పేర్కొంది. టీ20 వరల్డ్ కప్ జట్టు ఎంపిక విషయంలో ఐపీఎల్ ఆధారంగా నిర్ణయాలు పెద్దగా ఉండబోవని, అలాగే ఐపీఎల్ను పూర్తిగా పక్కన పెట్టబోమని అగార్కర్ క్లారిటీ ఇచ్చారు. ఐపీఎల్లో ఆటగాళ్లు అద్భుతంగా పుంజుకోవడం లేదా దారుణంగా విఫలమైతే అలాంటి మార్పులను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా ఐపీఎల్ ఆధారంగా టీ20 వరల్డ్ కప్కు జట్టు ఎంపిక పెద్దగా మారబోదని ఆయన స్పష్టం చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని టీ20 వరల్డ్ కప్ జట్టుకు ఎంపిక చేయకపోవచ్చంటూ రిపోర్టులు వెలువడుతున్న నేపథ్యంలో అగార్కర్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కాగా విరాట్ మరికొన్ని రోజుల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ప్రీ-టోర్నమెంట్ క్యాంప్లో చేరబోతున్నాడని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. మార్చి 22న ఆరంభ మ్యాచ్ నాటికి అందుబాటులో ఉంటాడని వెల్లడించింది.

# డబ్ల్యూపీఎల్ విజేత ఆర్సీబీ



భారత్ లో ఐపీఎల్ తరహాలోనే మహిళా క్రికెటర్లతో బీసీసీఐ నిర్వహిస్తున్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆఖరి దశకు చేరుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య నేడు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఇరు జట్లలోనూ స్టార్ ఉమెన్ క్రికెటర్లు ఉండడంతో పోరు ఆసక్తికరంగా ఉండనుంది. ఢిల్లీ జట్టులో కెప్టెన్ మెగ్ లానింగ్, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రగ్స్, జెస్ జొనాసెన్, అలైస్ కాప్సే తమ పవర్ హిట్టింగ్ తో చెలరేగితే భారీ స్కోరు సాధించడం కష్టమేమీ కాదు. ఇక, బెంగళూరు జట్టు విషయానికొస్తే... కెప్టెన్ స్మృతి మంధన, ఆసీస్ ఆల్ రౌండర్ ఎలిస్ పెర్రీ ఆ జట్టు ప్రధాన బలం. సోఫీ డివైన్, తెలుగమ్మాయి సబ్బినేని మేఘన కూడా రాణిస్తే ఆ జట్టును ఆపడం సులభం కాదు. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన బౌలర్లు ఉండడంతో బ్యాట్ కు బంతికి మధ్య రసవత్తర పోరు జరిగే అవకాశం ఉంది.



సూర్య సినిమా

# డైరెక్టర్లు ఫస్ట్ ఆఫ్ అదుర్స్ క్లైమాక్స్ అట్టర్ ఫ్లాప్ ఎందుకిలా?

బాలీవుడ్ తరువాత దేశంలోనే అత్యధిక సంఖ్యలో సినిమాలు తీసే ఇండస్ట్రీ టాలీవుడ్. మన సినీ పరిశ్రమలో ఇప్పుడు చాలామంది డైరెక్టర్లు ఉన్నారు కానీ.. స్టార్ డైరెక్టర్లుగా వెలిగిపోతున్న వాళ్లతో ఓ తంటా వచ్చిపడుతోంది. వీళ్లు ఏ సినిమా తీసినా బడ్జెట్ లెక్కలు 50 దాటిపోతున్నాయి. హీరో స్టామినా ఎంతో, ఎంత రికవర్ చేయగలడు అనే అంచనాలు లేకుండా, తాము తీసిన ప్రతీ మూవీకి నిర్మాతలతో యాభై ఖర్చు పెట్టించేస్తున్నారు కొంత మంది దర్శకులు. దీంతో ఆయా హీరోల స్టామినా కంటే ఎక్కువ బడ్జెట్ పెట్టించడంతో.. సినిమాకి వసూళ్లు వచ్చినా చివరకు కాస్ట్ ఫెయిల్యూర్ అనిపించుకోవాల్సి వస్తోంది. మరి బడ్జెట్ లేకుండా క్వాలిటీ రాదా అంటే.. డైరెక్టర్ మారుతిని ఈ విషయంలో ప్రశంసించాల్సిందే. తను తీసిన ప్రతీ మూవీకి.. బడ్జెట్ కంటే ఐదారు రెట్లు వసూళ్ళు చేయగలిగాడు. వసూళ్ల సంగతి పక్కన పెట్టినా, తక్కువ ఖర్చులోనే ఎక్కువ క్వాలిటీతో ఔట్ పుట్ తేగలుగుతున్నాడు. మరి మారుతి లాంటి బడ్జెట్ కంట్రోల్ స్ట్రాటజీని మిగతా డైరెక్టర్లు కూడా అలవర్చుకుంటే.. టాలీవుడ్ లో హిట్ మూవీల సంఖ్య బాగా పెరుగుతుంది.



**దాసరి నారాయణరావు...** టాలీవుడ్ ఇండస్ట్రీ ఒక లవ్ స్టోరీలకు మరియు యాక్షన్ చిత్రాలకు మాత్రమే పరిమితం కాదు. కన్నీళ్లు పెట్టించే ఎన్నో సెంటిమెంటల్ సినిమాలకు కూడా పెట్టింది పేరు. అందుకే ఉదాహరణ చెప్పాలంటే దర్శక దిగ్గజాలైన దాసరి, కృష్ణ వంశీ మరియు ఎస్వీ కృష్ణ రెడ్డి వంటి వారి గురించి ఖచ్చితంగా చెప్పుకోవాలి. కేవలం దర్శకత్వం మాత్రమే కాకుండా కథ, పాటలు, మాటలు కూడా అందించిన వ్యక్తి దాసరి. రాఘవేంద్ర రావు వంటి దర్శకుడితో తీవ్రమైన పోటీ ఉండేది. కళ్ళకు ఎంతో విం దుగా ఉండే సినిమాలు అయన తీస్తే దాసరి మాత్రం మాటల్తో తూటాలు పేల్చేవారు. ఇకపోతే చివరి దశలో మాత్రం ఎన్నో ఫ్లాప్ చిత్రాలను తీశారు ఎర్ర బస్సు వంటి చప్పిడి సినిమాను సెకండ్ ఇన్నింగ్స్‌లో తీసి అభిమాను లను నిరాశ పరిచారు.



**ఎస్.వి. కృష్ణారెడ్డి...** మధ్య తరగతి కుటుంబాల్లో ఉండే ప్రేమను, బంధాలను తెరపైన చూపించి ప్రేక్షకుడి హృదయాన్ని కదిలించడంలో కృష్ణ రెడ్డి దిట్ట. అయన సినిమాలో మంచి నాణ్యమైన హాస్యం ఉంటుంది. విరామం తీసుకొని యమలీల 2 అంటూ సెకండ్ ఇన్నింగ్స్‌లో వచ్చారు. అది సగటు కృష్ణారెడ్డి అభిమానులను నిరాశ పరి చింది. ఇక ఇటీవలె విడుదలైన ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు అంటూ వచ్చిన చిత్రం చూసాక అయన మార్కు ఎక్కడ కనిపించక నాసిరకంగా అనిపించింది.



**కృష్ణవంశీ...** రామ్ గోపాల్ వర్మ శిష్యుడి గా ఈయనది ఒక భిన్నమైన పంథా. సహజమైన కథలతో, భిన్నమైన ఆలోచనలతో, కృష్ణ వంశి సినిమాలు తీస్తాడు. అయన తీసిన సంధూరం, ఖడ్గం, నిన్నే పెళ్లాడతా, మురారి వంటి చిత్రాలు దేనికదే ఒక భిన్నమైనవి. ఇన్ని మంచి చిత్రాలు తీసిన అయన పైసా , గోవిందుడు అందరివాడు, నక్షత్రం వంటి చిత్రాలు చూసాక ఆయనను మాత్రమే నమ్మి వెళ్లి థియేటర్ లో సినిమా చూసాక నిరాశ మాత్రమే చివరికి మిగులుతుంది.

**రామ్‌గోపాల్ వర్మ...** ఒకప్పుడు ఆయన సినిమాలంటే థియేటర్లు హౌస్ఫుల్ ఉండేవి. ప్రస్తుతం ఆయన సినిమాలన్నీ కూడా అర్థం పర్థం లేకుండా ఉంటున్నాయి. లస్ట్.. రొమాన్స్ తప్పించి లేదా బయోపిక్లు ఇవే ఆయన తీసే కథలన్నీ ఇకపోతే బయోపిక్ల విషయానికి వస్తే వాటిలో ఆయన ఎంత వరకు వారి నిజజీవితన్ని తెరకెక్కించారు అన్నది ప్రేక్షకులకు సందేహంగానే మిగులుతుంది. వర్మ తెరకెక్కించిన తాజా చిత్రం వ్యూహం. దివంగత నే వైఎస్ రాజశేఖర్రెడ్డి మరణానం తరం రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితుల పై తీసిన చిత్రమిది. ఇక ఈ చిత్రం విషయానికి వస్తే అదేదో షార్ట్ ఫిల్మ్గా ఉందే తప్పించి కంటెంట్లో దమ్ము లేదు. అదేవిధంగా ఓ లైన్ ప్రకారం వెళ్ళలేదు. వ్యూహమే అలా ఉండడంతో శపథం పూర్తిగా థియేటర్లలోనే విడుదల కాలేదు.



**మెహర్ రమేష్...** డైరెక్టర్ మెహర్ రమేష్ అనగానే చాలామంది శక్తి, షాడో, కంత్రీ అలాగే చిరంజీవితో తీసిన భోళాశంకర్ వంటి అట్టర్ ఫ్లామ్ సినిమాలే ఎక్కువగా గుర్తువస్తుం టాయి. కానీ అలా మూడు మరియు నాలుగు సార్లు జరిగితే ఆ డైరెక్టర్ని పెద్ద రాడ్ డైరెక్టర్ కింద ముద్ర వేస్తారు. ఈ కోవా కి చెందిన వాడే మెహర్ రమేష్ కూడా. తన డైరెక్షన్‌తో బాహుబలి రేంజ్ ఊహలు కలిగించిన సిని మాలో మాత్రం ఎటువంటి కం టెంట్ ఉండదు. ఇక ఒక సినిమా ఫ్లాప్ అయింది కదా అని మరో సినిమాపై ఎక్కువ దృష్టి పెడతాడా అంటే అది ఉండదు. ప్రస్తుత కాలంలో ఎటువంటి టాపిక్స్ బాగా ట్రెండ్ అవుతున్నాయో వాటిని ఎంచుకోకుండా ఏదో చిన్న పిల్లల కథలాగా రాసుకుని దాంట్లో స్టార్ హీరోలను పెడుతూ వాళ్ళ ఖాతాలో ఒక్కో డిజాస్టర్ వేస్తున్నాడు.



ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు సూర్య కిరణ్. టాప్ డైరెక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న సూర్య కిరణ్ తాజాగా అనారోగ్య సమస్యలతో మరణిం చిన విషయం తెలిసిందే. పచ్చ కామెర్ల వల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన ఈయన మృతికి అసలైన కారణాలు ఇవే అంటూ సెన్సేషనల్ కామెం ట్లు చేసింది నటి కరాటే కల్యాణి. ఆయన మృతికి ఆయన మాజీ భార్య కళ్యాణీయే కారణం అంటూ వివరించింది. సూర్య కిరణ్ మరణం పట్ల కరాటే కళ్యాణి స్పందిస్తూ అసలు సూర్యకిరణ్ చనిపోవడానికి ఆయన అలవాట్లే. సూర్య కిరణ్‌కు మందుతాగే అలవాటుతో పాటు సిగరెట్లు తాగే అలవాటు చాలా ఎక్కువగా ఉంది. వాటి వల్లే ఆయనకు అనారోగ్య సమస్యలు వచ్చాయి. రోజూ ఎక్కువగా సిగరెట్లు తాగడం, మద్యం సేవించడం చేసే వారు. వాటి వల్లే ఆయన చాలా కాలంగా అనేక రకాల హెల్త్ సమస్యలతో బాధ పడుతున్నారు. ఆ కారణాలతో ఆయన మాజీ భార్య, హీరోయిన్ కళ్యాణీ వల్లే ఆయనకు ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది అని చెప్పు కొచ్చింది కరాటే కళ్యాణి. సూర్య కిరణ్ కు ఆమె విడాకులు ఇచ్చిన తర్వాత నుంచి చాలా డిప్రెషన్ లోకి వెళ్లిపోయారు. అందువల్లే తాగడం అలవాటు చేసుకు న్నారు .కానీ సూర్య కిరణ్ ఇంత త్వరగా చనిపోతారని అసలు అనుకోలేదు.

ప్రస్తుతం వచ్చే యంగ్ డైరెక్టర్లు కూడా ఒక్క సినిమా హిట్ కొడుతున్నారు. సదరు ప్రేక్షకుడు తరువాత అదే ఎక్స్పెక్టేషన్స్తో థియేటర్లకి వెళితే మాత్రం రెండో సినిమాలో సరుకు ఉండడంలేదనే చెప్పాలి. మంచి కథలు వస్తే దర్శకుడు.. హీరోలతో సంబంధంలేకుండా హిట్ కొట్టిన కథలు ఎన్నో ఉన్నాయి.



ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు సూర్య కిరణ్. టాప్ డైరెక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న సూర్య కిరణ్ తాజాగా అనారోగ్య సమస్యలతో మరణించిన విషయం తెలిసిందే. పచ్చ కామెర్ల వల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన ఈయన మృతికి అసలైన కారణాలు ఇవే అంటూ సెన్సేషనల్ కామెంట్లు చేసింది నటి కరాటే కల్యాణీ. ఆయన మృతికి ఆయన మాజీ భార్య కళ్యాణీయే కారణం అంటూ వివరించింది. సూర్య కిరణ్ మరణం పట్ల కరాటే కళ్యాణి స్పందిస్తూ అసలు సూర్య కిరణ్ చనిపోవడానికి ఆయన అలవాట్లే. సూర్య కిరణ్ కు మందుతాగే అలవాటుతో పాటు సిగరెట్లు తాగే అలవాటు చాలా ఎక్కువగా ఉంది. వాటి వల్లే ఆయనకు అనారోగ్య సమస్యలు వచ్చాయి. రోజూ ఎక్కువగా సిగరెట్లు తాగడం, మద్యం సేవించడం చేసే వారు. వాటి వల్లే ఆయన చాలా కాలంగా అనేక రకాల హెల్త్ సమస్యలతో బాధ పడుతున్నారు. ఆ కారణాలతో ఆయన మాజీ భార్య, హీరోయిన్ కళ్యాణీ వల్లే ఆయనకు ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది అని చెప్పుకొచ్చింది కరాటే కళ్యాణి. సూర్య కిరణ్ కు ఆమె విడాకులు ఇచ్చిన తర్వాత నుంచి చాలా డిప్రెషన్ లోకి వెళ్లిపోయారు. అందువల్లే తాగడం అలవాటు చేసుకున్నారు .కానీ సూర్య కిరణ్ ఇంత త్వరగా చనిపోతారని అసలు అనుకోలేదు.

# టాలీవుడ్ ఎన్నికల దెబ్బ



దేశంలో ఎన్నికల సైరన్ మోగిపోయింది. లోక్సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలివిడత పోలింగ్ జరగనుండగా.. చివరి విడత జూన్ 1న తేదీన జరగనుంది. మన తెలుగు రాష్ట్రాల్లో మే 13వ తేదీన ఓట్ల జాతర జరగనుంది. మొత్తం అన్ని విడతల ఫలితాలు.. జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి. ఈసారి కూడా ఎన్నికలు.. సమ్మర్ లోనే జరుగుతున్నాయి. అయితే సాధారణంగా సినిమాలు కూడా సంక్రాంతి తర్వాత ఎక్కువగా వేసవి కానుకగానే థియేటర్లలోకి వస్తుంటాయి. విద్యార్థులకు సెలవులు కావడంతో అప్పుడే తమ సినిమాలను రిలీజ్ చేసేందుకు దర్శక నిర్మాతలు ఎక్కువగా మొగ్గు చూపిస్తుంటారు. ఇప్పటికే విద్యార్థులంతా ఎగ్జామ్స్ లో బిజీగా ఉండగా.. మరికొద్ది రోజుల్లో ఫ్రీ అవ్వనున్నారు. – ట్రోలింగ్ దెబ్బకి తెలుగు పిల్ల అల్లాడిపోయింది! అయితే గామి మూవీతో వేసవి సినిమా సీజన్ స్టార్ట్ కాగా.. ఆ సినిమా మంచి టాక్ తో దూసుకుపోతోంది. ఇక విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ఫ్యామిలీ స్టార్ మూవీ ఏప్రిల్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత ఏప్రిల్ 12న విక్రమ్ తంగలాన్ విడుదల కానుంది. అయితే ఏప్రిల్ 19వ తేదీన ఎన్నికల తొలి విడత ప్రారంభం కానుండగా.. అంతకుముందే సుహాస్ శ్రీరంగనీతులు కూడా రిలీజ్ అయిపోతుంది. ఇదంతా బాగానే ఉన్నా.. ఏప్రిల్ 19వ తేదీన ఎన్నికల జాతర మొదలయ్యాక కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ రానున్నారు. ఆయన నటిస్తున్న ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ రత్నం.. ఏప్రిల్ 26న రిలీజ్ కానుంది. అల్లరి నరేష్ ఆ ఒక్కటి అడక్కు మూవీ కూడా అదే వారంలో రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఇక టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ కల్కి మే 9వ తేదీన థియేటర్లలోకి రావాలి. – డాడీ డ్రీమ్ ని అలా నెరవేరుస్తోన్న ఐటం భామ! పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ఈ సైన్స్ డిస్టోపియన్ సినిమా విడుదలైన.. నాలుగు రోజుల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి సినిమా ఈ డేట్ కు వచ్చే అవకాశం లేదు. ముందుగానే సినిమా వాయిదా పై అనుమానాలు వచ్చాయి. ఇక ఫైనల్ ఎన్నికల డేట్ తో మొత్తానికి క్లారిటీ వచ్చేసింది. మేకర్స్ ఏమాత్రం రిస్క్ చేయరని చెప్పవచ్చు. ఇక జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరిగిన తర్వాత రామ్ డబుల్ ఇస్మార్ట్, అల్లు అర్జున్ పుష్ప-2, నాని సరిపోదా శనివారం, పవన్ ఓజీ, ఎన్టీఆర్ దేవర, నాగ చైతన్య తండేల్ చిత్రాలు వరుసగా సందడి చేయనున్నాయి. అయితే ఎన్నికల సీజన్ లో రిలీజయ్యే సినిమాల్లో మెయిన్ గా చెప్పుకోవాల్సింది కల్కి కోసమే. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా.. ఎన్నికల వల్ల వాయిదా పడుతుందా లేదా అనేది చూడాలి. ఒకవేళ వాయిదా పడితే మళ్లీ నవంబర్ లేదా డిసెంబర్‌లో రిలీజ్ అవుతుంది.

# రాశీఖన్నా అలాంటి ట్రయల్స్‌లోనా

రాశీఖన్నా ఇండస్ట్రీకొచ్చిన కొత్తలో ఎలా ఉండేది? మధ్యలో ఎలా మారింది? ఇప్పుడు ఎలా ఉంది? అంటే అంటే రూప లావణ్యంలో రకరకాల వ్యత్యాలు గమనించవచ్చు. అమ్మడు ఆరంభంలో కాస్త చబ్బీలుక్ లో కనిపించేది. కొన్ని సినిమాలు అదే లుక్ మెయింటెన్ చేసేసరికి ఆమె సహా అభిమానులకు బోర్ కొట్టింది. దీంతో లుక్ ఛేంజ్ అంటూ వెయిట్ లాస్ అయింది. అవసరం మేర కొంత వెయిట్ తగ్గింది తప్ప పూర్తిగా చబ్బీ లుక్ కి దూరంగా కాలేదు. తెలుగు పిల్ల అల్లాడిపోయింది! అలా కొంత కాలం జర్నీ సాగించింది. సౌత్‌లో అవకాశాలు రావాలంటే ఆ మాత్రం మెయింటెన్ చేయ కపోతే ఎలా అని ముందుకెళ్లింది. అయితే అమ్మడు రెండు..మూడేళ్లగా తెలుగు సినిమాలకంటే బాలీవుడ్..కోలీవుడ్ చిత్రాలపైనే ఎక్కువగా దృష్టి పెడుతుంది. గత ఏడాది పూర్తిగా ఖాళీగా ఉంది. ఒక్క సినిమాతో కూడా ప్రేక్ష కుల ముందుకు రాలేదు. అలాగని రాశీ కనిపించకుండా పోలేదు. అభిమా నుల కోసం అప్పుడప్పుడు ఇన్‌స్టాలో చక్కెర్లు కొట్టేది. కొత్త ఫోటోలతో ఖుషీ అవ్వండని వదిలేది. అయితే అమ్మడు లుక్ విషయంలో మరింత సీరియస్ గా ఉందని తెలుస్తుంది. తాజాగా రాశీఖన్నా ఓ స్లిమ్ పిక్ ని ఇన్ స్టాలో షేర్ చేసింది. రాశీ ట్రాన్సఫర్మేషన్ కి స్టన్ అవ్వాల్సిందే అనిపించింది. జీరో సైజ్ ట్రై చేస్తుందా? అన్నంతగా లుక్ లో మార్పు కనిపిస్తుంది. ఆరెంజ్ కలర్ షోల్డర్ లెస్ న్యూ ఔట్ ఫిట్‌లో అలాగే కనిపిస్తుంది. అమ్మడు గతం కంటే మరింత నాజుగ్గా కనిపిస్తుంది. చేసిన విశ్వక్ సేన్ రాశీముస్తాబైన విధానం..కాళ్లకు హై హీల్స్ ధరించి లాంగ్ షాట్ లో క్యాప్చర్ చేసిన పిక్ కావడంతో సంథింగ్ స్పెషల్‌గా ఫోకస్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. రాశీ బ్యూటీని పొగిడేస్తు అభిమానులు చేస్తోన్న కామెంట్స్ అంతే ఆసక్తికరం. ఇక రాశీఖన్నా తమిళ్.. తెలుగు...హిందీ భాషలంటూ ఐదారు సినిమాలతో బిజి బిజీగా ఉంది.





జియా శంకర్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044